
# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur,

సంపుటి - 20 | సంచిక - 234 | హైదరాబాద్ | మంగళవారం 10-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00

11లో ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్



## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

- మంత్రి నారా లోకేశ్ ఘనస్వాగతం పలికిన స్థానికులు, టీడీపీ శ్రేణులు
- భారీ ర్యాలీ మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి
- ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు

11లో

## సంక్షేమ పథకాలు బరువైనాయి.. సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- పోలీసు శాఖలో సంస్కరణలు అవసరం
- సిబ్బందిని హేతుబద్ధీకరించుకోండి
- అందరి పనితీరుపై నా వద్ద డేటా ఉంది
- రిలాక్సవకండి.. ఆటోమోడ్‌లోకి వెళ్లకండి
- అలా చేస్తే సమాజానికి ప్రమాదం
- సిబ్బందితో, బాధితులతో
- మానవీయ కోణంతో వ్యవహరించండి
- పోలీసుల రీట్రీట్ లో సీఎం రేవంత్ రెడ్డి



11లో



## నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ ప్రభంజనం... పాత పార్టీలను తుడిచిపెట్టిన బాలెన్ షా పార్టీ

- నేపాల్ ఎన్నికల్లో యువ పార్టీ ఆర్ఎస్పీ ప్రభంజనం
- మూడింట రెండొంతుల మెజారిటీ దిశగా ఆ పార్టీ పయనం
- మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ సహా అనేకమంది హేమాహేమీల ఓటమి
- పాత పార్టీల వైఫల్యం, ప్రజాగ్రహమే కారణమంటున్న విశ్లేషకులు
- ప్రధాని అభ్యర్థి బాలెన్ షాకు రికార్డు స్థాయి మెజారిటీ

11లో

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్..

- ఇరాన్ యుద్ధనౌకకు కొచ్చిలో ఆశ్రయం కల్పించడంపై భారత్‌కు టెహ్రాన్ కృతజ్ఞతలు
- రాజ్యసభలో పశ్చిమాసియా పరిణామాలపై కీలక ప్రకటన చేసిన జైశంకర్
- సాంకేతిక సమస్యల కారణంగా మానవతా దృక్పథంతోనే అనుమతి ఇచ్చామన్న మంత్రి




11లో

## భారత 'బ్రహ్మోస్'కు పెరుగుతున్న డిమాండ్.. తాజాగా ఇండోనేషియా డీల్

- భారత్ నుంచి బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేయనున్న ఇండోనేషియా
- ఒప్పందాన్ని అధికారికంగా ధృవీకరించిన ఇండోనేషియా రక్షణ శాఖ
- సముద్ర భద్రత, సైనిక ఆధునికీకరణలో భాగంగానే ఈ నిర్ణయం
- ఫిలిప్పీన్స్ తర్వాత బ్రహ్మోస్‌ను కొనుగోలు చేస్తున్న రెండో దేశం ఇండోనేషియా
- 'ఆపరేషన్ సిందూర్' విజయం తర్వాత బ్రహ్మోస్‌పై పెరిగిన అంతర్జాతీయ ఆసక్తి




11లో



## అటువైపు వెళ్లొద్దు... ఇరాన్‌లోని భారతీయులకు కేంద్రం అలర్ట్

11లో

- ఇరాన్‌లోని భారతీయులకు టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక సూచన
- ముందస్తు సమాచారం లేకుండా భూ సరిహద్దుల వైపు వెళ్లవద్దని హెచ్చరిక
- సరిహద్దు దాటాక ఇబ్బందులు పడితే సహాయం చేయలేమని స్పష్టం
- పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ అడ్వైజరీ జారీ
- ఇరాన్ దాడులను తీవ్రంగా ఖండించి, హెచ్చరికలు జారీ చేసిన సౌదీ అరేబియా

## గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం: సీఎం చంద్రబాబు

- నంద్యాల జిల్లా కొత్త బురుజులో రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్న సీఎం
- రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో కొత్త పాస్‌పుస్తకాలు
- కేంద్ర సాయంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపబోమని స్పష్టీకరణ

11లో



# ఉచితాల వరదలో విజయ్...

తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తన తమిళగ వెట్రి కళగం పార్టీ ద్వారా ప్రకటిస్తున్న ఉచితాల వరద ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి స్టాలిన్ అమలు చేస్తున్న పథకాలకు రెట్టింపు ప్రయోజనాలు కల్పిస్తామన్న ఆయన హామీలు అటు ఆకర్షణీయంగా కనిపిస్తున్నా, ఇటు విమర్శలకు పదును పెడుతున్నాయి. విజయ్ అనుసరిస్తున్న ఈ వ్యూహం రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. ఒకవైపు ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నా, మరోవైపు ఆయన రాజకీయ పరిణతిని ఇది ప్రశ్నార్థకం చేస్తోంది. కనీసం వార్డు మెంబర్‌గా కూడా అనుభవం లేని విజయ్, నేరుగా ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసి ఇలాంటి భారీ హామీలు ఇవ్వడంపై మేధావి వర్గాల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలనా అనుభవం సున్నా అయిన వ్యక్తి, రాష్ట్ర ఖజానాపై పడే వేల కోట్ల భారాన్ని ఎలా మేనేజ్ చేస్తారనేది ప్రధాన ప్రశ్న. స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు కష్టపడుతుంటే, విజయ్ అంతకు రెట్టింపు ఇస్తాననడం అసాధ్యమైన హామీ గా ప్రజలు భావించే ప్రమాదం ఉంది. ఇది ఆయనను ఒక 'సీరియస్ పొలిటీషియన్ గా కాకుండా, కేవలం ఓట్ల కోసం ఆశ చూపే సినిమా గ్లామర్ నేతగా ముద్ర వేసే అవకాశం ఉంది. విజయ్ పార్టీపై యువతలో ఉన్న ప్రధాన ఆశ మార్పు . దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల మధ్య నలిగిపోతున్న తమిళనాట ఒక కొత్త రాజకీయ సంస్కృతి వస్తుందని ఆశించిన వారికి, ఈ ఉచితాల ప్రకటనలు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. ఇతర రాజకీయ నాయకులలాగే విజయ్ కూడా ఉచితాలనే నమ్ముకోవడం వల్ల, ఆయన ప్రత్యేకత ఏముందనే ప్రశ్న తలెత్తుతోంది. మార్పు కోరుకునే ఓటర్లు కేవలం డబ్బు లేదా వస్తువుల కోసం ఓటు వేయరు. వారు వ్యవస్థాగత మార్పును కోరుకుంటారు. ఈ క్రమంలో విజయ్ తనకున్న యూత్ ఐకాన్ ఇమేజ్‌ను కోల్పోయి, పాతతరం రాజకీయాలనే పునరావృతం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారమే పరమావధిగా ఆయన దేనికైనా తెగిస్తున్నారనే సంకేతాలు వెళ్తున్నాయి. కేవలం గెలవడమే లక్ష్యంగా ఇలాంటి హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నిధులు లేవు అనే సాకుతో చేతులెత్తేస్తారేమో అన్న భయం సామాన్యుల్లో కలగడం సహజం. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి బలమైన క్యాడర్ ఉన్న పార్టీలను ఢీకొట్టాలంటే ఈ మాత్రం షో ఉండాలని విజయ్ వర్గం వాదిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆయన మాటల్లోని నిజాయితీని ఎంతవరకు నమ్ముతారన్నదే ఇక్కడ అసలు పాయింట్. తమిళ రాజకీయాల్లో ఉచితాలు అనేవి గెలుపు గుర్రాలుగా మారిన చరిత్ర ఉంది. అందుకే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకూడదనే పట్టుదలతో ఆయన పథకాల వరద పారిస్తున్నారు. అయితే, సినిమా స్క్రిప్ట్ లాగా హామీలు ఇవ్వడం సులభం కానీ, బడ్జెట్ అంకెలను సరితూచడం కష్టమనే నిజాన్ని ఆయన త్వరలోనే గ్రహించాల్సి ఉంటుంది. తమిళనాడు రాజకీయాల్లో అధికారంలో వాటా ఇస్తామంటూ సరికొత్త ప్రకటనతో సంచలనం సృష్టించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. డీఎంకే వంటి బలమైన పార్టీని ఎదుర్కోవడానికి ఇతర పార్టీలతో కూటమి కట్టాలని ఆయన చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. తన మొదటి బహిరంగ సభలోనే మిత్రపక్షాలకు రెడ్ కార్పెట్ పరిచిన విజయ్ ఆఫర్‌పై తొలత కాంగ్రెస్, వీసీకే వంటి పార్టీలు ఆసక్తి చూపినప్పటికీ అవేవీ డీఎంకే కూటమిని వీడలేదు. ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి తన మిత్రపక్షాలకు సీట్ల సర్దుబాటులో కొంత వెసులుబాటు కల్పించి వారు బయటకు వెళ్లకుండా కట్టడి చేయడంలో విజయం సాధించారు. దీంతో ప్రస్తుతం విజయ్ రాజకీయ క్షేత్రంలో ఒంటరి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ డీఎంకే లేదా అన్నాడీఎంకే కూటముల్లో స్థిరపడటంతో టీవీకే భవిష్యత్తుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం పన్రుట్టి రామచంద్రన్ వంటి కొద్దిమంది మద్దతు తప్ప విజయ్‌కు బలమైన రాజకీయ అండ లభించలేదు. యువత , తొలిసారి ఓటు వేసే వారిపైనే ఆయన కొండంత ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ ముసురుతున్న వివాదాలు కూడా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ఆయన భార్య సంగీత విడాకుల పిటిషన్ దాఖలు చేయడం , అందులో పేర్కొన్న అంశాలను ప్రత్యర్థి పార్టీలు ఇప్పటికే అస్త్రాలుగా మలుచుకుంటున్నాయి. ఎన్నికల సమయంలో ఈ వ్యక్తిగత ఆరోపణలు ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

# కేడర్ లో నిర్లిప్తత

తిరుపతి, మార్చి 8,

కూటమిలోని ప్రధాన పక్షమైన తెలుగుదేశం పార్టీలో క్రమ శిక్షణ అనేది నేడు కనిపించడం లేదు. గతంలో మాదిరిగా ఆ పార్టీ నేతలు ఉండటం లేదన్నది అందరికీ అర్థమయింది. పాత నీరు పోయి కొత్త నీరు వచ్చి చేరడంతోనే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు సీనియర్ నేతలు సయితం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిక్కెట్లను ఖరారు చేసే సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ ఇబ్బందులు తప్పేవి కదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకటి కాదు..రెండు కాదు.. అనేక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇటువంటి పరిస్థితుల్లోనే ఉన్నారు. కానీ ఎవరిపైనా చర్యలు లేవు. అలాగే ఎవరిని పిలిచి గట్టిగా మందలించిన పాపాన పోలేదని పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియాలో వ్యాఖ్యానిస్తున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ వంటి వారిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వీరంతా కొత్త వారేనని గుర్తు చేస్తున్నారు. కొత్తగా ఎమ్మెల్యేలు టిక్కెట్లను పొంది గెలిచిన వారు మాత్రమే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, సీనియర్ నేతలు అందరూ వివాదాలకు దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. కానీ ఈ మూడేళ్లలో పార్టీకి జరిగే డ్యామేజీ సంగతేంటని పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు పార్టీ క్యాడర్ నుంచి కూడా పలు ప్రశ్నలు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి. పార్టీని పట్టించుకుంటారా లేదా లోకేశ్, చంద్రబాబు నాయుడు ఇలాంటివి పదే పదే రిపీట్ అవటానికి కారణం మీరే నంటూ వేలు చూపుతున్నారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు, లోకేశ్ లు కష్టపడి ఎన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు తెచ్చినప్పటికీ, ఉద్యోగాలను కల్పించినప్పటికీ, రోడ్లు ఎంత అభివృద్ధి చేసిన కూడా లోపం ఎక్కడ ఉంది.? కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా లేదని వారు నిలదీస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లు ఓట్లు వేయించరు,వాళ్ళ మాటలు విని మోసపోకండి మళ్ళీ మళ్ళీ అంటూ పోస్టులు పెడుతున్నారు. గ్రూప్ రాజకీయాలని కట్టడి చేయాలని, పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలని కోరుతున్నారు. అలాగే టీడీపీ సోషల్ మీడియా కూడా పెద్దగా యాక్టివ్ గా లేదని, దానికి గ్లూకోజ్ ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు. సోషల్ మీడియా వారియర్స్ తో ఒక ఫొటో దిగేతే వారు యాక్టివ్ అవుతారని లోకేశ్, చంద్రబాబునును కోరుతున్నారు. మరి చంద్రబాబు, లోకేశ్ ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాలి.

# నిలిచిపోయిన రొయ్యల, చేపల కంటైనర్లు

విశాఖపట్టణం, మార్చి 8,

యుద్ధ జ్వాలలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. మిడిల్ ఈస్ట్‌లో అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కేవలం పెట్రోల్ ధరలకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగాన్ని, తెలంగాణ పౌల్ట్రీ రంగాన్ని నిలువునా ముంచేస్తున్నాయి. గల్ఫ్, యూరప్ దేశాలకు వెళ్లాల్సిన సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు అమాంతం ఆగిపోయాయి. తాజా నివేదికల ప్రకారం.. సుమారు 300 మిలియన్ డాలర్ల విలువైన సీ ఫుడ్ కంటైనర్లు వివిధ పోర్టుల్లో నిలిచిపోయాయి. ఈ భారీ నష్టంలో దాదాపు 60 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దే కావడం ఆందోళనకరం. విశాఖపట్నం, ముంబై పోర్టుల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన రొయ్యలు, చేపల కంటైనర్లు కదలడం లేదు. ఎర్ర సముద్రం, స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ మార్గాల్లో దాడుల భయంతో షిప్పింగ్ నిలిచిపోయిందిఒకవైపు ఎగుమతులు ఆగిపోతుంటే.. మరోవైపు షిప్పింగ్ కంపెనీలు చార్జీలను రెట్టింపు చేశాయి. ఒక్కో కంటైనర్‌పై 1500 నుండి 4000 డాలర్ల వరకు ఎమర్జెన్సీ సర్‌చార్జీలు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా రొయ్యలు పాడవకుండా ఉంచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయి. "అమెరికా టారిఫ్‌ల దెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో.. ఈ యుద్ధం మా వెన్ను విరిచింది" అని సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ తెలిపింది. కోల్డ్ స్టోరేజీలు నిండిపోవడంతో, స్థానిక మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోళ్లు నిలిపివేశారు. దీనివల్ల పల్లెల్లో రొయ్యల ధరలు దారుణంగా పడిపోయే ప్రమాదం కనిపిస్తోంది. యుద్ధం ప్రభావం కేవలం సముద్ర ఉత్పత్తులపైనే కాదు మన పౌల్ట్రీ రంగంపై కూడా తీవ్రంగా పడింది. హైదరాబాద్, నామక్కల్ ప్రాంతాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన గుడ్ల ఎగుమతులు నిలిచిపోయాయి. ఎగుమతులు ఆగడంతో స్థానిక మార్కెట్‌లో గుడ్ల నిల్వలు పెరిగి, ధరలు పడిపోతున్నాయి. దీనివల్ల పౌల్ట్రీ రైతులకు రోజుకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. భారత హలాల్ మాంసం ఎగుమతుల్లో సగానికి పైగా వాటా గల్ఫ్ దేశాలదే. ఇప్పుడు ఇన్సూరెన్స్ రేట్లు పెరగడం, కంటైనర్లు ముంబై పోర్టులోనే ఆగిపోవడంతో వేలాది టన్నుల మాంసం పాడైపోయే పరిస్థితి ఏర్పడింది. పెట్రోల్ రేట్ల గురించి సామాన్యుడు భయపడుతుంటే.. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోవడంతో తెలుగు రైతు తన పెట్టుబడి ఎక్కడ సముద్రం పాలవుతుందోనని బిక్కుబిక్కుమంటున్నాడు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎగుమతిదారులకు, రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అరటిపై ప్రభావం

వెంకీ పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లుంది అరటి రైతుల పరిస్థితి. ఎక్కడో అమెరికా ఇరాన్ పై దాడి చేసి యుద్ధం చేస్తుంటే ఆ ప్రభావం కర్నూలు జిల్లా అరటి రైతులకు తీవ్రంగా పడింది వారి పాలిట శాపంగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతులు అరటి పంటలు భారీగా సాగు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం కన్ను ఒకటి వెయ్యి నుంచి 2000 ఉండే ది. అరటి కోసే కూలీలకు కూడా ఆ ధర సరిపోక రైతులు ఎక్కడపడితే అక్కడ పారవేశారు. ఇంకా కొన్ని అయితే పశువులకు మేతగా వేశారు. ఆ తర్వాత పుంజుకుని టన్ను అరటి 25 వేల వరకు వెళ్ళింది. ఇరాన్ పై అమెరికా దాడి చేయకముందు వరకు ఆ ధర పలికింది. ఖర్చులన్నీ కూడా కరెంటు రైతులకు ఎకరాలు రెండు లక్షలకు పైగా మిగిలేది. గల్ఫ్ యుద్ధంతో ఒక్కసారిగా పడిపోయింది . టన్ను అరటి ధర 10 వేలు కూడా రావడం లేదని, రెండు మూడు రోజుల వివాదిలోని 60 శాతం పైగా ధర పడిపోవడం తప్ప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ సహా గల్ఫ్ కంట్రీస్ కి యుద్ధం కారణంగా ఆ దేశాలకి అరటి ఎగుమతులు నిలిచిపోవడంతో ధర పతనమైనట్టు వ్యాపారులు రైతులు చెప్పున్నారు. ధర కోసం వేచి చూస్తే పొలంలోని అరటి మాగిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

=========================

# స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ మూసివేత..

## భారంగా మారుతున్న ఆయిల్

న్యూఢిల్లీ, మార్చి 9,

ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం రోజు రోజుకూ తీవ్రం అవుతోంది. అందరూ ఊహించినట్లుగానే యుద్ధం ప్రారంభం అయిన వెంటనే ఇరాన్ ఆర్మూజ్ జలసంధి మూసివేసింది. ఇక యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎవరూ ఊహించని విధంగా ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేపట్టింది. ఈ పరిణామాలు ఆయిల్ సంక్షోభానికి దారితీస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. షేర్ మార్కెట్లను కుంగదీస్తున్నాయి. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ బలగాలు మోహరించిన ఈ సంకీర్ణ జలమార్గం ప్రపంచ చమురు రవాణాలో 20% భాగస్వామి. రోజుకు 20 మిలియన్ బ్యారెళ్లు, సంవత్సరానికి 500 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం ఆగిపోయింది. వెడల్పు కేవలం 32 కిమీతో పరిమితమైన సంధి ఇప్పుడు ప్రమాదకర ప్రాంతంగా మారింది. యుద్ధం తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేసింది. మొదట ఖతార్‌ను టార్గెట్ చేసింది. ఆ దేశంలోని రాస్ లఫాన్ పారిశ్రామిక కేంద్రంపై ఇరాన్ క్షిపణి దాడి చేయడంతో ఖతార్ గ్యాస్, చమురు కార్ఖానాలను నిలిపివేసింది. ప్రపంచ ఎల్ఎన్‌జీ సరఫరాలో 20% ఈ దేశం బాధ్యత వహిస్తుంది. ఆసియా మార్కెట్‌లకు 82% ప్రభావం. దీంతో ఇంధన ధరలు ఐరోపాలో 54%, ఆసియాలో 39% ్యపెరిగాయి. ఖతార్ నుంచి 42% ఇంధనం భారత్‌కు సరఫరా అవుతుంది. అయితే భారత్ 5 వారాల నిల్వలతో తాత్కాలిక ఊపిరి పీల్చుకుంటోంది. శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నాయి. చైనాకు కూడా భారీ నష్టం. దీర్ఘకాలంలో ఇంధన ధరలు, దిగుమతి ఖర్చులు పెరిగి ఆర్థిక ఒత్తిడి తీవ్రమవుతుంది. సరుకు పడవలు, ఓడలు ఆగిపోవడంతో అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతింది. స్టాక్ మార్కెట్లలో క్షీణత, ఎనర్జీ రంగాల్లో అస్థిరత పెరిగాయి. ఇరాన్ వ్యూహం ప్రపంచ దేశాలను అమెరికా వ్యతిరేక ఒత్తిడికి దోహదపడుతోందిఈ సంక్షోభం ఆయిల్ ధరలను రెట్టింపు చేస్తూ ద్రవ్యోల్బణాన్ని రేకెత్తించవచ్చు.

# కిం కర్తవ్యం.. జగన్ అంతర్మధనం

విజయవాడ, మార్చి 8,

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇప్పుడు అత్యంత క్లిష్ట దశకు చేరుకుంది. అక్రమాస్తుల కేసులు, వివేకా హత్య కేసు విచారణ మరియు తాజా లిక్కర్ స్కామ్ పరిణామాలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విచారణ సంస్థలు దర్యాప్తును వేగవంతం చేయడంతో, జగన్ తన రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. గత కొంతకాలంగా ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్న జగన్, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమవ్వడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని తెలుస్తోంది. అక్కడ ఆయన నిర్వహిస్తున్న రహస్య సమావేశాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పబ్లిక్ లైఫ్‌లో కనిపించకుండా, తెర వెనుక ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి ఢిల్లీ స్థాయిలో ప్రభావం చూపగల మధ్యవర్తుల ద్వారా ఆయన భారీగా లాబీయింగ్ నడుపుతున్నట్లు సమాచారం. చట్టపరమైన చిక్కుల నుంచి బయటపడేందుకు జగన్ ఎంతటి రాజకీయ రాజీకైనా సిద్ధపడుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. తన రక్షణ కోసం ఆయన పడుతున్న తాపత్రయం, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. పార్టీ పరిస్థితి గందరగోళంలో ఉన్న సమయంలో అధినేత వ్యక్తిగత కేసుల కోసం ప్రాకులాడటంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకప్పుడు బలమైన నేతగా ముద్ర వేయించుకున్న జగన్, ఇప్పుడు ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే మొగ్గు చూపుతుండటంతో ఆయన ఇమేజ్ మసకబారుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి కేసులు, దర్యాప్తు సంస్థల ఉచ్చు.. వెరసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక అగమ్యగోచర స్థితిలో పడిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకవైపు లిక్కర్ స్కామ్ సెగలు తాకుతుండటం, మరోవైపు వివేకా హత్య కేసు విచారణ కీలక దశకు చేరుకోవడం, వీటికి తోడు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అక్రమాస్తుల కేసులు ఇప్పుడు కొలిక్కి



వస్తుండటంతో జగన్ తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భయమే ఆయన్ని ఏపీ రాజకీయాలకు దూరం చేసి, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమయ్యేలా చేస్తోందని తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా జగన్ బెంగళూరు వేదికగా జరుపుతున్న రహస్య సమావేశాలు ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పబ్లిక్ లైఫ్ నుంచి అకస్మాత్తుగా మాయమై, అక్కడ ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక కార్యక్రమాలు లేకపోయినా, ఆయన అత్యంత రహస్యంగా కొందరు కీలక వ్యక్తులతో భేటీ అవుతున్నారని, తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి తెర వెనుక భారీ లాబీయింగ్ నడుపుతున్నారని సోషల్ మీడియాలో కథనాలు గుప్పుమంటున్నాయి. చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకోవడానికి ఆయన చేయని ప్రయత్నం లేదని టాక్. ముఖ్యంగా ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పగల కొందరు మధ్యవర్తుల ద్వారా జగన్ రాయబారాలు నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. విచారణ సంస్థల నుంచి తనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, అవసరమైతే రాజకీయంగా ఎలాంటి రాజీకైనా ఆయన సిద్ధపడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన బెంగళూరు నుంచి నేరుగా కొన్ని రహస్య ప్రాంతాలకు వెళ్లి, కీలక నేతలతో టచ్‌లోకి వెళ్తున్నారనే వార్తలు వైఎస్ఆర్‌సీపీ క్యాడర్‌ను కూడా కలవరపెడుతున్నాయి. పార్టీ పరిస్థితి గాలిలో దీపంలా ఉంటే, అధినేత మాత్రం తన వ్యక్తిగత కేసుల రక్షణ కోసం ప్రాకులాడటం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జగన్ చుట్టూ ఇప్పుడు కేసుల ఉచ్చు గట్టిగానే బిగుసుకుంటోంది.


NAME CHANGE

I, Mothe Ijak Aravind Sri Raju, S/o. Mothe Peddanna, Ground Floor, B-Block, Environ Towers, Mamatha Nagar Colony, Nagole, Hyderabad - 500 068. have changed my name to Mothe Aravind for all future purposes.

# తెరపైకి బీసీ రిజర్వేషన్ అంశం

విజయవాడ, మార్చి 9,

కర్ణుడు పెళ్ళికి సవాలక్ష కారణాలు అన్నట్టు మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది దారుణంగా దెబ్బతీసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్లో పట్టాదారు పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం ఎప్పుడూ లేదు. కానీ తొలిసారిగా జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయడంతో ప్రజల్లో ఒక రకమైన అభద్రతాభావం ఏర్పడింది. దానిని హైలెట్ చేసుకుంటూ ముందుకు సాగింది కూటమి. ప్రజల్లో బలమైన చర్చ జరిగేందుకు పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. ప్రజల్లోకి ఆ అంశం బలంగా వెళ్లడం.. బాహాటంగా వ్యతిరేకించడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ ఓటమి ఎదురైంది. ముఖ్యంగా తటస్తులు, ఏ పార్టీతో సంబంధం లేని వారు కూడా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దారుణంగా వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పై ఉన్న భయంతో కూటమి పార్టీలకు ఓటు వేశారు.అయితే ఇప్పుడు సీన్ మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చింది. గతంలో కూటమి పట్టుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మాదిరిగా.. కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని పట్టుకోవాలని చూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ కూటమి పట్టు చిక్కడం లేదు. దీంతో ఎంతవరకు కాపు రాజకీయం, అంబటి రాంబాబు లాంటి వారిపై కేసులతో ఇబ్బంది పెడుతున్నారని.. వైసీపీ నేతలను అరెస్టు చేస్తున్నారని.. రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లే బలమైన ఆయుధాన్ని మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టుకోలేకపోతోంది. ఇది నిజంగా ఆ పార్టీకి లోటు. అయితే అధికారపక్షంగా ఉన్న కూటమి ఎన్నికలకు అవసరమైన ప్రచార అస్త్రాలను ఇప్పటికే సంపాదించుకుంది. వాటితోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తోంది.టీటీడీ లడ్డు తయారీకి సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం.. వచ్చే ఎన్నికల వరకు సజీవంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నెయ్యి కల్తీ జరిపారు అన్నది ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. కానీ ఎంతవరకు ప్రభుత్వ పెద్దలు చెప్పినట్టు జంతు కొవ్వు కలపలేదు కదా అని ప్రశ్నిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ పామాయిల్ తో కూడిన రసాయనాలతో నెయ్యి తయారు చేశారని.. అసలు పాలతో తయారుచేసిన నెయ్యి కాదని సిట్ తేల్చింది. ఎంతవరకు జంతు కొవ్వు అన్న ఆరోపణ చేశారు కాబట్టి.. అందులో కలపలేదని సిట్ తేల్చింది కాబట్టి తామేదో బయటపడ్డామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ వైసీపీ హయాంలో తప్పు జరిగిందని మెజారిటీ ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని భావిస్తోంది కూటమి. వచ్చే ఎన్నికల్లో ఇదొక ప్రచార అస్త్రంగా మారుతుందని భావిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని హిందుత్వవాదంతో వచ్చే ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తోంది కూటమి. అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటుంది. ప్రస్తుతం వివిధ పీఠాధిపతులు, హిందూ మతానికి చెందిన పెద్దలు మీడియా ముందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ఏకంగా చిన్న జీయర్ స్వామి లాంటివారు అమరావతిని మార్చాలని కొందరు ప్రయత్నించారని.. భగవంతుడే కాపాడుకున్నాడంటూ వ్యాఖ్యానించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హిందుత్వవాదం ఎక్కడ వినిపిస్తే అక్కడ బిజెపి అనుబంధ సంస్థలు వాలిపోతాయి. ఇప్పుడు కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం పవర్ఫుల్ గా ఉంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల నాటికి హిందుత్వవాదం అనేది ఏపీలో కచ్చితంగా ప్రభావం చూపుతుంది.

మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశం అనేది కూటమికి ఒక ప్రచార అస్త్రంగా మారనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 32 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి ప్రజల్లోకి బలంగా వెళ్లనుంది కూటమి. 2021లో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పుడు బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిక్కింది. కానీ ఆ పని చేయలేదు. పైగా బీసీ వాదంతో ముందుకెళ్లిన జగన్మోహన్ రెడ్డిని దారుణంగా ఓడించారు బీసీలు. ఇప్పుడు రిజర్వేషన్లు ఖరారు చేయడం ద్వారా బీసీలను శాశ్వతంగా తనవైపు ఉంచుకోవాలని కూటమి బావిస్తోంది. మరోవైపు మద్యం కుంభకోణం కేసును సైతం చివరి వరకు తీసుకెళ్లేందుకు కూటమి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సగం మాత్రమే దర్యాప్తు జరిగిందని స్వయంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. తద్వారా ఇదో ఎన్నికల అస్త్రంగా మారనుంది. ప్రతిపక్షానికి అవసరమైన ఎన్నికల అస్త్రాలు సమకూరుతాయి. కానీ ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా అధికార పక్షానికి చిక్కడం విశేషం.

# స్పీకర్ పై అవిశ్వాసం......

న్యూఢిల్లీ, మార్చి 9,



దేశంలో ఎండలు ముదురుతున్నట్లే.. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు అధికార విపక్షాల మధ్య రాజకీయ వేడిని మరింత పెంచనున్నాయి. ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం,బడ్జెట్ చర్చలు, డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లు సహా ఇతర బిల్లులపై చర్చలు జరగనున్నాయి. మొదటి విడతలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం, 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం,రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ, బడ్జెట్ ఆమోదం జరిగింది. తొలిసారి లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మా.. ప్రధాని ప్రసంగం లేకుండానే ఆమోదం పొందింది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం,మాజీ ఆర్మీ చీఫ్ నారావణే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక వివాదం, ప్రతిపక్ష నేతను మాట్లాడనీయకుండా స్పీకర్ అడ్డుకోవడం,లోక్ సభ నుంచి 8 మంది ఎంపీల సస్పెన్షన్, ప్రధాని మోదీ పై విపక్ష మహిళా ఎంపీల దాడి ఆరోపణలు, స్పీకర్ పై విపక్ష ఎంపీల అవిశ్వాస తీర్మానం తో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. విపక్ష సభ్యులు ఇచ్చిన నోటీసు ప్రకారం.. కాంగ్రెస్ ఎంపీలు ముహమ్మద్ జావేద్, కె.సురేశ్, మల్లు రవి ముగ్గురు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. స్పీకర్ ఓం బిర్లా పక్షపాత ధోరణి చూపుతున్నారని, నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదనీ, మహిళా విపక్ష ఎంపీలపై అనుచిత ఆరోపణలు చేశారనీ ప్రజా సమస్యలు లేవనెత్తినందుకు 8 మంది విపక్ష ఎంపీలను పూర్తి సమావేశానికి సస్పెండ్ చేశారనీ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే అధికార పార్టీ బీజేపీ,ఎన్‌డీఏ సభ్యులు మాజీ ప్రధాన మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదని వివాదాస్పద విషయాల్లో బహిరంగంగా అధికార పార్టీకి మద్దతిచ్చారని విపక్షాలు మండిపడుతున్నాయి. స్పీకర్ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని 118 మంది విపక్ష ఎంపీలు లోక్ సభ సెక్రటరీ జనరల్‌కి ఫిబ్రవరి 10 తేదీన అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. తీర్మానంలో స్పీకర్ ఇకపై సభలో అన్ని పార్టీల నమ్మకాన్ని కోల్పోయారనీ స్పీకర్ పక్షపాత వైఖరి సభ్యుల హక్కులను దెబ్బతీస్తోందనీ సభ సాఫీగా నడవకుండా చేస్తోందనీ ఆరోపించారు..రాజ్యాంగం ఆర్టికల్ 94 సి ప్రకారం.. తీర్మానం ప్రవేశపెట్టడానికి కనీసం 50 మంది సభ్యులు నిలబడి మద్దతు తెలపాలి. దీనికి అనుగుణంగా అవిశ్వాస తీర్మానంపై చర్చ, ఓటింగ్ జరుగుతుంది. స్పీకర్ చర్చలో పాల్గొని ఓటు వేయవచ్చు కానీ అధ్యక్షత వహించలేరు. ఆయన అధికార పార్టీ సభ్యుల మధ్య కూర్చోవచ్చు. కానీ ఓం బిర్లా ఈ అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చిన తరువాత నిబంధనల ప్రకారం 14 రోజులకు సమయం పూర్తయినందున అవిశ్వాస తీర్మానం అంశాన్ని పార్లమెంట్ లిస్ట్ ఆఫ్ బిజినెస్ లో చేర్చారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మూడు రోజులపాటు పార్లమెంట్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. అవిశ్వాస తీర్మానంపై చర్చకు 10 గంటలకు పైగా సమయం కేటాయించారు. స్పీకర్ తొలగింపు ప్రక్రియను ఆర్టికల్ 94సి లో స్పష్టంగా పొందుపరిచారు. దాని ప్రకారం అవిశ్వాస తీర్మానం సాధారణ మెజారిటీతో నెగ్గితే స్పీకర్ ఉద్వాసనకు గురవుతారు. అవిశ్వాస తీర్మానం కోసం నోటీసివ్వడంతో ఈ ప్రక్రియ మొదలవుతుంది. రాజ్యాంగ పదవులు, సంస్థలను అగౌరవపరచడంలో కాంగ్రెస్ పాత్రను హైలైట్ చేయాలని బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు నిర్ణయించారు. స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించడం,ప్రతిపక్ష నేతను మాట్లాడనియకపోవడం,ఎంపీల సస్పెన్షన్,బిజెపి ఎంపీలకు అనుకూలంగా స్పీకర్ వ్యవహరించిన అంశాలను కాంగ్రెస్,విపక్ష ఎంపీలు లేవనెత్తనున్నారు.స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు సభకు ప్యానెల్ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్, డీఎంకే,ఆర్జేడీ,వామపక్షాలు,శివసేన, ఎన్సిపీ, తృణమూల్ కాంగ్రెస్ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వనున్నాయి. స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే లోక్ సభ సంఖ్యాబలంలో సభకు హాజరైన వారిలో సగానికి పైగా ఎంపీలు తీర్మానానికి మద్దతు తెలపాలి. అయితే ప్రస్తుతం ఎన్‌డీఏకు బలమైన మెజారిటీ ఉండటంతో తీర్మానం ఆమోదం పొందే అవకాశం లేదు. ఇటీవల కోటా ఎయిర్ పోర్టు శంకుస్థాపన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పీకర్ ఓం బిర్లాను అత్యంత నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా, సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.స్పీకర్‌పై ఇప్పటికే దాకా మూడుసార్లు అవిశ్వాస తీర్మానాలు పెట్టినా, రెండుసార్లు ఓటింగ్ దాకా వచ్చినా అవి వీగిపోయాయి. ఓటింగ్‌కు హాజరైన ఎంపీలలో సగానికంటే ఎక్కువ ఓట్లు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉండటం వల్ల తీర్మానం వీగిపోయింది. గతంలో స్పీకర్లు జీవీ మౌలాంకర్ (1954), హుకుంసింగ్ (1966), బలరాం జాఖడ్ (1987)పై విపక్షాలు అవిశ్వాస తీర్మానాలిచ్చినా అవి వీగిపోయాయి.స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పాస్ కావాలంటే రాజ్యాంగం ఆర్టికల్ 94(ఇ) ప్రకారం సభలో హాజరైన, ఓటు వేసిన సభ్యులలో సాధారణ మెజారిటీ సగానికంటే ఎక్కువ అవసరం. అంటే అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే 273 మంది మద్దతు అవసరం ప్రస్తుతం ఇండియా బ్లాక్ మొత్తం బలం సుమారు 234 సీట్లు విపక్షాలు అన్నీ ఓటు వేసినా మెజారిటీని దాటలేవు దీంతో తీర్మానం వీగిపోయే అవకాశమే ఎక్కువ. అధికార ఎన్‌డీఏ బలం సుమారు 293 సీట్లుగా ఉంది. దీనికి తోడు ఎన్డీఏ లో లేని పార్టీలు వైసీపీ, శిరోమణి అకాలీదళ్, స్వతంత్ర ఎంపీల మద్దతు కలిస్తే అధికార పక్షం బలం 300 పై మార్కుకు చేరుతుంది. ఎన్‌డీఏకు బలమైన సంఖ్యాబలం ఉండటంతో స్పీకర్ ఓం బిర్లా ఆయన స్థానంలో కొనసాగే అవకాశమే ఎక్కువగా ఉంది

# విజయడైరీకి ఏపీ కష్టాలు

## పడిపోయిన నెయ్యి అమ్మకాలు

హైదరబాద్, మార్చి 9

తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా పాడి రైతులకు భరోసాగా, కోట్లాది మంది వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులకు చిరునామాగా వెలుగొందిన 'విజయ' బ్రాండ్ నేడు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. ఒకప్పుడు ప్రభుత్వ రంగ సంస్థగా తిరుగులేని ఆదరణ పొందిన ఈ సంస్థ, ప్రస్తుతం కల్తీ ఆరోపణలు, రాజకీయ వివాదాల సుడిగుండంలో చిక్కుకుని తన




ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ కల్తీ వ్యవహారం, ఇప్పుడు సరిహద్దులు దాటి తెలంగాణలోని విజయ డెయిరీ ప్రతిష్టను కూడా మసకబారుస్తోంది. కేవలం కొందరి స్వార్థం కోసం దశాబ్దాల చరిత్ర కలిగిన ఒక బ్రాండ్‌ను ఫ్రాంచైజీల పేరిట ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడమే ఈ వినాశనానికి మూలకారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయ డెయిరీ కార్యకలాపాలను విస్తరించే క్రమంలో ప్రవేశపెట్టిన ఫ్రాంచైజీ విధానం అక్రమార్కులకు వరంగా మారింది. ప్రభుత్వ పర్యవేక్షణ నామమాత్రంగా మారడంతో, నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేసి కేవలం లాభాలే ధ్యేయంగా ఫ్రాంచైజీలు పనిచేశాయి. ఈ క్రమంలోనే తక్కువ ధరకు లభించే పామాయిల్ లేదా ఇతర జంతువుల కొవ్వులను కలిపిన కల్తీ నెయ్యిని విజయ లేబుల్‌తో మార్కెట్లోకి విడుదల చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం వెలుగులోకి రావడంతో, అప్పట్లో సరఫరా అయిన విజయ నెయ్యి నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోని విజయ ఉత్పత్తుల అమ్మకాలపై కూడా తీవ్ర ప్రభావం చూపింది.తెలంగాణలోని విజయ డెయిరీ ( లాభాల్లో ఉన్నప్పటికీ, ఏపీలో జరిగిన పరిణామాల వల్ల ఇక్కడి వినియోగదారుల్లో కూడా అభద్రతాభావం నెలకొంది. విజయ పాలు లేదా నెయ్యి అంటే కళ్ళు మూసుకుని కొనే ప్రజలు, ఇప్పుడు ఇతర ప్రైవేట్ బ్రాండ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల మార్కెట్‌లో విజయ ఉత్పత్తుల వాటా క్రమంగా తగ్గుతోంది. అమ్మకాలు పడిపోవడంతో దాని ప్రభావం నేరుగా క్షేత్రస్థాయిలో ఉన్న పాడి రైతులపై పడుతోంది. డెయిరీకి వచ్చే పాల సేకరణ తగ్గడం వల్ల రైతులు తమ పాలను ప్రైవేట్ డైరీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా, సహకార రంగంపై రైతులకు ఉన్న నమ్మకాన్ని సడలిస్తోంది.ఈ మొత్తం వ్యవహారంలో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా ప్రభుత్వ బ్రాండ్ అంటే ప్రజల్లో ఒక రకమైన భరోసా ఉంటుంది. కానీ ఫ్రాంచైజీలకు ప్యాకేజింగ్, తయారీ బాధ్యతలను అప్పగించినప్పుడు, ప్రభుత్వం తరపున నిరంతర తనిఖీలు నిర్వహించడంలో వైఫల్యం చెందారు. కేవలం కమీషన్ల కోసమే ప్రాధాన్యత ఇవ్వడంతో నాణ్యత అనే అంశం అప్రధాన్యంగా మారింది. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ ముద్రను వాడుకుంటూ కల్తీకి పాల్పడటం అనేది ముమ్మాటికీ వ్యవస్థాగత వైఫల్యమే. రాజకీయ నాయకుల అండదండలతోనే ఇటువంటి అక్రమాలు సాధ్యమవుతాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఇక్కడి దాకా వచ్చిందని విమర్శలు వస్తున్నాయి.ప్రస్తుత తరుణంలో విజయ బ్రాండ్ తన పూర్వవైభవాన్ని సంతృప్తి పరుచుకోవాలంటే సమూలమైన మార్పులు అవసరం. రాజకీయాలకు అతీతంగా, కల్తీకి పాల్పడిన ఫ్రాంచైజీల లైసెన్స్‌లను రద్దు చేయడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా తన డెయిరీ ఉత్పత్తుల నాణ్యతను నిరూపించుకోవడానికి అత్యాధునిక ల్యాబ్‌ల ద్వారా ప్రతి బ్యాచ్‌ను పరీక్షించి, ఆ రిపోర్టులను బహిరంగంగా అందుబాటులో ఉంచాలి. సహకార రంగాన్ని కాపాడుకోవడం అంటే కేవలం ఒక సంస్థను కాపాడుకోవడం కాదు, దాని వెనుక ఉన్న లక్షలాది మంది రైతుల జీవనోపాధిని కాపాడటమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టి చర్యలు తీసుకోకపోతే, అద్భుతమైన చరిత్ర కలిగిన విజయ బ్రాండ్ కేవలం ఒక జ్ఞాపకంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# ట్రెండింగ్ బ్రిడ్జిగా సంతోషనగర్ స్టీల్ బ్రిడ్జి

హైదరబాద్, మార్చి 9

హైదరాబాద్ లోని చంచల్‌గూడ టూ సంతోషన్ నగర్ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు నిర్మిస్తున్న సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ పూర్తవ్వకముందే తెలుగు రాష్ట్రాల్లో ట్రెండింగ్ బ్రిడ్జిగా వార్తల్లో నిలిచింది. ఒళ్లు గగుర్పొడిచేలా, అత్యంత ప్రమాదకరంగా సాగుతున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులు, సేఫ్టీ లేకుండా బ్రిడ్జ్ పై కార్మికులు చేస్తున్న విన్యాసాలు, అత్యంత బరువై గిడ్డర్లను బ్రిడ్జిపై తీసుకెళున్న వీడియోలు పెను దుమారం రేపాయి. కార్మికుల ప్రాణాలతోపాటు తేడా వస్తే బ్రిడ్జి క్రింద ప్రయాణిస్తున్న



వాహనదారులు తలలు కూడా పుచ్చకాయల్లా పగిలేలా ఉన్నాయంటూ వీడియోలు వైరల్ అయ్యాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ట్విట్టర్ వేదికగా స్టీల్ బ్రిడ్జ నిర్మాణ పనులపై తీవ్ర విమర్శలు చేశారు. సీన్ కట్ చేస్తే ఇప్పుడు బ్రిడ్జ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ముఖ్యంగా గిడ్డర్లు వంటి అత్యంత బరువైన ఇనుప పిల్లర్ల అమరిక రాత్రి వేళల్లో ఎవరి కంట పడకుండా చేసేందుకు నిర్మాణ సంస్థ సిద్ధమైయ్యింది.ఇంతలా వార్తల్లో చక్కర్లు కొట్టిన సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జి, ఇక్కడ స్దానికులకు మాత్రం దశాబ్దాల నాటి కల. సంతోష్ నగర్ టూ సైదాబాద్ మీదుగా చంచల్ గూడ వెళ్లాలంటే కేవలం 3 కిలోమీటర్ల దూరం 30 నుండి 40 నిమిషాలకు పైగా సమయం పట్టేది. అంతలా ట్రాఫిక్ కష్టాలతో ఇక్కడ వాహనదారులు పట్టపగలే చుక్కలు చూసేవారు. ఈ స్టీల్ బ్రిడ్జ నిర్మాణం పూర్తయితే కేవలం ఐదే ఐదు నిమిషాల్లో రివ్వుమంటూ దూసుకుపోవచ్చంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ సిటీలో సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ రెండవ అతి పెద్ద స్టీల్ బ్రిడ్జి కావడం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. సంతోష్ నగర్, యాదగిరి సినిమా థియేటర్ వద్ద నుండి మొదలై, చంచల్ గూడ జైలు దాటే వరకూ 3.8 కిలోమీటర్ల మేర ఈ బ్రిడ్జి నిర్మాణం, మూడు ట్రాఫిక్ సిగ్నల్స్ దాటి, చంచల్ గూడ జంక్షన్ మీదుగా వెళుతుంది. అత్యంత రద్దీగా ఉంటే నల్గొండ ఎక్స్ రోడ్ మీదుగా సంతోష్ నగర్ వైపు వచ్చే వాహనదారులకు ఈ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ కష్టాలకు మోక్షం లభించినట్లే..650 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ స్టీల్ బ్రిడ్జ్ కు గత బీఆర్ఎస్ హయాంలోనే శంకుస్దాపన చేశారు. నాలుగేళ్ల క్రితమే పనులు ప్రారంభమైనా తీవ్ర జాప్యం జరుగుతోంది. అతి కష్టం మీద నిర్మాణ పనులు ఓ కొలిక్కి వచ్చాయనుకుంటున్న సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వార్తల్లోకెక్కింది సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ. ఈ స్టీల్ బ్రిడ్జ పూర్తయితే సైదాబాద్ నుండి సంతోషనగర్ వైపు వచ్చే వాళ్లు, ఇక్కడి నుండి చంపాపేట్, సైదాబాద్ వెళ్లాలన్నా మూడు ప్రధాన మార్గాలకు పెద్ద జంక్షన్ కావడంతో ఈ బ్రిడ్జ వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇబ్రహీంపట్నం బస్సులు మిధాని వెళ్లాలన్నా, కోటి వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారి.సైదాబాద్ లో ఇరుకు రోడ్లు, ఇక్కడ మార్గెట్ కూడా నిత్యం రద్దీగా ఉంటం వల్ల , ఈ బ్రిడ్జి పూర్తయితే 90శాతం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ తగ్గిపోతుంది. సంతోష్ నగర్ టూ మలక్ పేట్ ఇప్పుడు 5నిమిషాల్లో వెళ్లిపోతారు. గతంలో గంట సమయం పట్టేది. - విజయేంద్ర రెడ్డి, సంతోష్ నగర్..ఆర్టీసీ బస్సులు, నల్గొండ వెళ్లే వాహనాలు ఈ రహదారి మీదుగా వెళుతుండటంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉంది. రోడ్ క్రాస్ చేసేవాళ్లు అనేసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. స్టీల్ బ్రిడ్జ పూర్తయితే చాల ఉపయోగం ఉంటుంది. మలక్ పేట్ , చాధర్ ఘాట్ మార్గాల్లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టినట్లవుతుంది. వివిధ జిల్లాల నుండి వచ్చేవాళ్లకు సైదాబాద్ మార్కెట్ కు రావాలంటే నరకం చూసేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్దితి మారుతుంది. - ఎం.ఏ. రజాక్, సైదాబాద్..మాధన్నపేట వద్ద విపరీతంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది.స్కూల్స్, ఇంజరీరింగ్ కాలేజీలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ స్టీల్ బ్రిడ్జ పూర్తయితే చాలా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా సంతోష్ నగర్ నుండి మలక్ పేట్ వెళ్లాలంటే ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడో పూర్తవ్వాల్సిన ఈ బ్రిడ్జ్ నిర్మాణం ఇన్నాళ్లు పట్టింది. సాధ్యమైనంత త్వరగా రాకపోకలు ప్రారంభించాలని కోరుకుంటున్నాము. -

# లక్ష్యం మంచిదే.. కానీ వ్యూహంలోనే లోపమా?

హైదరబాద్, మార్చి 9,

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రస్తుతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి ఉన్నత లక్ష్యాలతో మొదలైన ఈ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ప్రతిపక్షాల వ్యూహాల వల్ల ప్రభుత్వానికి ప్రతికూలంగా మారుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తొలుత హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రశంసలు పొందింది. అయితే, ఆ తర్వాత పలు విమర్శలు ఎదుర్కొంది. తాజాగా ఖమ్మం జిల్లాలో ఆక్రమణల తొలగింపు, ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం చేపడతారని ప్రచారం జరుగుతున్న కూల్చివేతలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ఆక్రమణలు తొలగించడం చట్టబద్ధమే అయినప్పటికీ, బాధితుల ఆవేదనను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నాయి. పేదల ఇళ్లను కూల్చుతున్నారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లడం కాంగ్రెస్ వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది.ఏ ప్రభుత్వానికైనా ఆక్రమణల తొలగింపు అనేది కత్తిమీద సాము వంటిది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా, మానవీయ కోణాన్ని విస్మరించడం వల్ల సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగితే, అది దీర్ఘకాలంలో ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుంది. ఖమ్మంలోనూ, హైదరాబాద్ మూసీ తీరంలోనూ బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి ప్రతిపక్ష నేతలు అండగా నిలవడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా ఉంది. అంటే, ప్రభుత్వం చేస్తున్న పని కంటే దానిపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారమే ఎక్కువగా వినిపిస్తోంది. ప్రభుత్వం తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో వెనుకబడిందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. కూల్చివేతలకు ముందే పునరావాస ప్యాకేజీలను ప్రకటించి, ప్రజలతో మమేకమై ఉంటే ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదు. కానీ, యంత్రాలతో నేరుగా రంగంలోకి దిగడం వల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వం అస్త్రాలను అందించినట్లయింది. ప్రభుత్వ యంత్రాంగం , రాజకీయ విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తారు, కానీ రాజకీయ నేతలు ప్రజల నాడిని పట్టుకోవాలి. మూసీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం కంటే, కూల్చివేతల వార్తలే ఎక్కువగా హైలైట్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే. ముందుముందు కీలక ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకోవాలి. కేవలం కూల్చివేతలు అనే ముద్ర పడకుండా, పునర్నిర్మాణం, సుందరీకరణ అనే సానుకూల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా మెరుగైన పరిహారం ఇచ్చి, వారిని ఒప్పించిన తర్వాతే చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. లేనిపక్షంలో, ఈ కూల్చివేతల వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ రాజకీయ మూల్యాన్ని మిగిల్చే ప్రమాదం ఉంది.

# అజార్‌కు పదవీ గండం

హైదరబాద్, మార్చి 9

అజహరుద్దీన్ ను హడావుడిగా మంత్రిని చేశారు. ఆరు నెలల్లో ఎమ్మెల్యేగానో ఎమ్మెల్సీగానో ఎంపిక కావాలి. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ వద్ద దానికి సంబంధించిన ప్లాన్ ఏ లేదా ప్లాన్ బీ ఏదీ ఉన్నట్లుగా కనిపించడం లేదు. మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత గవర్నర్ కోటాలో ఆయన పేరును ఎమ్మెల్సీకి



సిఫారసు చేశారు. విషయం కోర్టులో ఉండటంతో.. ఇంత వరకూ గవర్నర్ నిర్ణయం తీసుకోలేదు. పైగా కొత్త గవర్నర్ వస్తున్నారు. ఆయన కూడా నిర్ణయం తీసుకోకపోతే అజహర్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.మైనారిటీ కోటాలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజహర్, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల లోపు ఏప్రిల్ 30, 2026 నాటికి అసెంబ్లీ లేదా కౌన్సిల్ సభ్యుడిగా ఎంపిక కావాల్సి ఉంది. ఈ ప్రక్రియలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులు ఆయన మంత్రి పదవిని సందిగ్ధంలో పడేశాయి.అజహరుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తూ ప్రభుత్వం గతంలోనే సిఫారసు చేసింది. అయితే, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లను గవర్నర్ తిరస్కరించడంపై దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉండటంతో, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అజహర్ నియామకంపై నిర్ణయం తీసుకోలేకపోయారు. ఇప్పుడు కొత్త గవర్నర్ రాకతో ఈ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి గవర్నర్ కోటానే ప్లాన్ ఎగా భావిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్ వద్ద ప్లాన్ బిపై స్పష్టత లేకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఒకవేళ కోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే, ఎమ్మెల్యే కోటాలో ఉన్న ఎమ్మెల్సీలలో ఒకరిని రాజీనామా చేయించి ఆ స్థానంలో అజహర్‌ను పంపే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే, సిట్టింగ్ ఎమ్మెల్సీలు ఎవరైనా తమ పదవిని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం వంటి ప్రత్యామ్నాయాలు చర్చకు వచ్చినా, అక్కడ ఎన్నికల నిర్వహణకు సమయం సరిపోదు.రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న మరో ఆసక్తికరమైన చర్చ ఏమిటంటే.. ఒకవేళ ఏప్రిల్ 30లోగా ఎమ్మెల్సీ పదవి దక్కకపోతే, అజహర్ మంత్రి పదవికి రాజీనామా చేసి, మళ్ళీ ఒకటి రెండు రోజుల తర్వాత తిరిగి ప్రమాణ స్వీకారం చేయడం. దీనివల్ల ఆయనకు మరో ఆరు నెలల గడువు లభిస్తుంది. అయితే, ఇలా చేయడం వల్ల ప్రభుత్వం తీవ్రమైన విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పైగా, సుప్రీంకోర్టు గతంలో ఇటువంటి పదే పదే ప్రమాణ స్వీకారాలను తప్పుబట్టిన ఉదంతాలు ఉండటంతో, ఈ నిర్ణయం తీసుకుంటే పరువు పోయే ప్రమాదం ఉందని సీనియర్లు హెచ్చరిస్తున్నారు. మైనారిటీ ప్రాతినిధ్యం కోసం హడావుడిగా అజహర్‌ను మంత్రిని చేసిన రేవంత్ రెడ్డి సర్కారు, ఇప్పుడు ఆయనను చట్టసభలకు ఎలా పంపాలనే విషయంలో సరైన ప్రణాళిక లేకపోవడంతో చిక్కుల్లో పడింది.

# అమ్మకానికి పాత వాహనాలు

హైదరబాద్, మార్చి 9

తెలంగాణలో పాతబడిన వాహనాలపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. కాలుష్యం పెరగడం, రోడ్లపై ప్రమాదాలు ఎక్కువవడం వంటి సమస్యలకు పాత వాహనాలు ఒక కారణంగా మారుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని పూర్తిగా మార్చాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు మాన్యువల్‌గా జరిగే తనిఖీలకు బదులుగా పూర్తిగా సాంకేతిక ఆధారిత వ్యవస్థను తీసుకురావాలని తెలంగాణ రవాణాశాఖ ముందుకు వచ్చింది.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. మొత్తం 37 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక స్టేషన్ ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో అదనంగా మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి కానుంది. ఇప్పటివరకు మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు చేసే తనిఖీలపై అనేక విమర్శలు ఉన్నాయి. కొన్నిసార్లు పూర్తిస్థాయి పరీక్షలు లేకుండానే ఫిట్‌నెస్ పత్రాలు జారీ అయ్యేవని ఆరోపణలు వచ్చాయి. దీంతో రోడ్లపై సరిగా పనిచేయని వాహనాలు తిరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యను పూర్తిగా నివారించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.కొత్త విధానంలో వాహనదారులు ముందుగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సమయాన్ని బుక్ చేసుకోవాలి. ఆ తర్వాత వాహనాన్ని టెస్టింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లాలి. అక్కడ అత్యాధునిక పరికరాలతో వాహనాన్ని పరీక్షిస్తారు. అన్ని పరీక్షల్లో వాహనం సరైన ప్రమాణాలు కలిగి ఉందని తేలితే కంప్యూటర్ వ్యవస్థే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. మొత్తం ప్రక్రియ చాలా తక్కువ సమయంలో పూర్తయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నారు.ఈ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇప్పటికే భారీ నిధులను మంజూరు చేసింది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.296



కోట్లతో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ విధానం అమల్లోకి వస్తే వాహనాల తనిఖీల్లో పారదర్శకత పెరగడంతో పాటు రోడ్లపై తిరిగే వాహనాల స్థితి కూడా మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కాలుష్యాన్ని నియంత్రించడం, ప్రమాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ కొత్త వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

# 40 డిగ్రీలు దాటేసిన ఎండలు

ఖమ్మం, మార్చి 9

తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు మండిపోతాయని.. వడ గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు.తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మె?దటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే




భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటు చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని చెప్పారు.ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆకాశం పూర్తిగా నిర్మలంగా ఉండటం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకుతుందని.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్రమైన ఉక్కపోత, వేడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో బయటకు రాకుండా ఉంటేనే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండ ప్రభావం మరీ ఎక్కువగా ఉండనుందని చెప్పారు. నిజామాబాద్, ఆదిలాబాద్, రామగుండం ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 36 డిగ్రీల మార్కును దాటాయని చెబుతున్నారు. నేడు ఈ జిల్లాల్లో పొడి గాలులు వీచే అవకాశం ఉందని.. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెబుతున్నారు. ఈ మేరకు ఎండ తీవ్రత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణిలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు.ఆహారం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తేలికపాటి త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని పండ్ల రసాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలంటున్నారు. దాహం వేయకపోయినా తరుచూ నీళ్లు తాగాలని తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాదని అంటున్నారు. మసాలా ఫుడ్స్, మద్యం, సిగరెట్లకు దూరంగా ఉండాలని చెబుతున్నారు.

# సైలెంట్ మూడ్ లోకి అసంతృప్తినేతలు

హైదరాబాద్, మార్చి 9

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఒక వింతైన, అద్భుతమైన "శాంతియుత" వాతావరణం నెలకొంది. నిన్నటి వరకు గొంతు చించుకుంటూ, రేవంత్ రెడ్డి నిర్ణయాల మీద రచ్చ చేసిన 'ఫైర్ బ్రాండ్' నేతలంతా.. ఇప్పుడు ఎక్కడో లోతైన ధ్యానంలోకి వెళ్ళిపోయారు. రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక్క 'రాజ్యసభ' నిర్ణయంతో, ఈ సీనియర్లందరికీ అకస్మాత్తుగా 'మౌన వ్రతం' పట్టినంత జ్ఞానోదయం కలిగింది!గతంలో కాంగ్రెస్ అంటే "ఢిల్లీ వెళ్లాలి, ఫిర్యాదు చేయాలి, వేచి చూడాలి" అనే సామెత ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తెలంగాణ కాంగ్రెస్ దగ్గరకు వచ్చేసరికి "హైకమాండ్" అంటే సాక్షాత్తు రేవంత్ రెడ్డేనని పార్టీ నేతలందరూ సర్దిపై చేసేసుకున్నారు. వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపి, "ఢిల్లీలో నా మాటే శాసనం" అని రేవంత్ తన మార్క్ పాలిటిక్స్‌తో స్పష్టమైన మెసేజ్ ఇచ్చేశారు. ఇంకేముంది? సీనియర్లందరూ తమ అసమ్మతి ఫైళ్లను అటక మీద పెట్టేసి, ఏసీ గదుల్లో కూర్చొని "రేవంత్ జిందాబాద్" అంటూ కంఠాపాఠం మొదలుపెట్టారు.ఎప్పుడూ ఏదో ఒక సంచలనం సృష్టించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలు సైతం, ఇప్పుడు "నోరు మెదపకపోవడమే మంచిది" అన్న యోగాసనంలో ఉన్నారు. తెర వెనుక వ్యూహాలు పన్నిన నేతలు కూడా, రేవంత్ చక్రవ్యూహం ముందు తాము కేవలం 'పావులమే' అని గుర్తించినట్టున్నారు. ఇప్పుడు వారికి రెండు ఆప్షన్లే ఉన్నాయి:రేవంత్ పాలనను ఆకాశానికి ఎత్తేస్తూ, మీడియా మైకుల ముందు 'స్తుతి' పాడటం.ఈ రెండింటిలో ఏది ఎంచుకున్నా, వారి రాజకీయ భవిష్యత్తుకు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందన్నది లోకల్ టాక్.

ఒకప్పుడు గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు రేవంత్ సారథ్యంలో 'కార్పొరేట్ కంపెనీ'లా మారిపోయింది. టార్గెట్స్ రీచ్ అవ్వండి, లేదంటే ప్రమోషన్లు ఆగిపోతాయ్ అన్నట్టుగా ఆయన డీల్ చేస్తుంటే, సీనియర్లు అవాక్కవుతున్నారు. రేవంత్ రెడ్డి తీసుకుంటున్న దూకుడు నిర్ణయాలకు ఢిల్లీ అధిష్టానం కూడా 'యెస్ బాస్' అనక తప్పడం లేదు. అ

# 22 ఏళ్ల ప్రేమకు పెళ్లి...

చెన్నై, మార్చి 9,

విజయ్, త్రిష.. ఇప్పుడు వీరిద్దరి గురించే దేశ వ్యాప్తంగా చర్చ నడుస్తోంది . తన అభిమానిని పెళ్లి చేసుకున్నప్పటికీ.. ఆమె ద్వారా ఇద్దరు పిల్లలు కలిగినప్పటికీ.. విజయ్ త్రిష కు క్లీన్ బౌల్డ్ అయిపోయాడు. చివరికి తన భార్యను వదులుకొని త్రిషకు సరెండర్ అయిపోయాడు. ప్రేమ పెళ్లి చేసుకున్న విజయ్.. తన భార్యను ఎందుకు వద్దనుకున్నాడు.. త్రిషతో అతడికి రిలేషన్ ఎలా మొదలైంది? అది చివరికి ఎలా బలపడింది.. సహజీవనం వరకు ఎలా దారితీసింది.. ఈ ప్రశ్నలకు సమాధానమే ఈ కథనం.తెలుగులో మహేష్ బాబు నటించిన ఒక్కడు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాను తమిళంలో రీమేక్ చేయాలని దర్శకుడు ధరణి అనుకున్నాడు. ముందుగా విక్రం హీరోగా.. జ్యోతిక హీరోయిన్గా పెట్టి ఈ సినిమా తీద్దాం అనుకున్నాడు. కానీ అప్పటికి విక్రం డేట్స్ ఖాళీగా లేవు. జ్యోతికది అదే పరిస్థితి . ఒకానొక దశలో ఈ ప్రాజెక్టు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో విజయ్, త్రిష ద్వారా ఈ సినిమాను రూపొందించాలని ధరణి అనుకున్నాడు. ధరణి విజయ్ ని అప్రోచ్ కావడం.. త్రిష కు కథ చెప్పడంతో.. వారిద్దరూ ఓకే అన్నారు. అలా గిల్లి సినిమా పట్టాలెక్కింది.2004లో ఏప్రిల్ నెలలో గిల్లి సినిమా విడుదలైంది.. ఈ సినిమా విజయ్ కెరియర్ మొత్తాన్ని మరోవైపు తీసుకెళ్లింది. సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటి వారు అద్భుతమైన సినిమాలు తీస్తున్నారు. సూర్య, విక్రమ్ వంటి వారు సిల్వర్ స్క్రీన్ మీద అదరగొడుతున్నారు. కెరియర్లో తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్న విజయ్ కి గిల్లీ ఒక సంజీవని మాదిరిగా నిలిచింది.గిల్లి సినిమాలో విజయ్ కబడ్డీ క్రీడాకారుడిగా నటించాడు. ప్రకాష్ రాజ్ ముత్తిపాండిగా.. అతడు ప్రేమించే యువతిగా త్రిష అద్భుతమైన హావభావాలు ప్రదర్శించారు. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ " చెల్లం" అనే పేరుతో చెప్పే డైలాగ్ కు ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ ఉందంటే మాములు విషయం కాదు. ఏ సినిమాలో "అప్పడి పోడు" పాట దేశవ్యాప్తంగా సృష్టించిన రికార్డులు అన్ని ఇన్ని కాదు..ఈ సినిమా షూటింగ్ సమయంలోనే విజయ్, త్రిష మధ్య సాన్నిహిత్యం ఏర్పడిందని.. అది కాస్త ప్రేమకు దారి తీసిందని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. ఆ తర్వాత వీరిద్దరూ తిరుపాచి, అతీ, కురువి వంటి సినిమాలలో నటించారు. ఇక ఇటీవల లియో అనే సినిమాలో వీరిద్దరూ నటించారు. వాస్తవానికి త్రిష కొన్ని సంవత్సరాల క్రితం ఓ వ్యాపారవేత్తతో ఎంగేజ్మెంట్ చేసుకుంది. ఆ తర్వాత అది క్యాన్సిల్ అయిపోయింది. దానికి విజయ్ కారణమని తమిళ అభిమానులు చెబుతుంటారు . ఇప్పుడిక తమ బంధాన్ని బహిరంగంగానే విజయ్ వ్యక్తం చేశాడు. అంతేకాదు తన భార్యతో విడాకులు సెటిల్మెంట్ చేసుకోవడానికి ఏకంగా 250 కోట్లు ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ విజయ్ త్రిష 2004లో గిల్లి సినిమా ద్వారా ఏ స్థాయిలో అయితే ప్రభంజనం సృష్టించారో.. 22 సంవత్సరాల తర్వాత కూడా అదే స్థాయిలో మీడియాలో ప్రముఖంగా కనిపిస్తూ ఉండడం గమనార్హం.

# టీనీ ఇండియా టి20 వరల్డ్ కప్ విజయంపై డిసిసిబి చైర్మన్ ఎం సూర్యనారాయణ రెడ్డి అభినందనలు..

బద్వేలు. మార్చి 9

కోట్లాదిమంది భారతీయుల కలలను నిజం చేయడమే కాకుండా 2026 టి20 ప్రపంచ వరల్డ్ కప్ లో భారత జట్టు చాలా అద్భుతమైన విజయాన్ని సాధించి మూడోసారి ఛాంపియన్గా నిలిచిన సందర్భంగా సోమవారం డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి టీ20 టీం ఇండియాకు" ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు...అంతేకాకుండా 2007-2024 ప్రపంచ కప్పులను సైతం సొంతం చేసుకున్నాం భారత్ ఇప్పుడు తన ఖాతాలో 2026 టి20 ప్రపంచ కప్పును విజయం చేసుకుందన్నారు....టి20 మ్యాచ్ పూర్తికాగానే ప్రపంచ వేదికపై టీం ఇండియా సత్తా ఏమిటో వాళ్లకి చూపించి భారత్ విజయ పథకాన్ని ఎగరవేసిందని కొనియాడారు...ఈ క్రమంలో టి20 ఈ విజయం భారతదేశ యువతకు క్రీడలపై భవిష్యత్తులో ఎంతో ఉత్సాహాన్ని పెంపొదించేటట్టు కలిగిస్తుందని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు

# దానం పై వేటు... పక్కా?

హైదరబాద్, మార్చి9,

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటీషన్ పై విచారణ ముగిసింది. స్పీకర్ గడ్డం ప్రసాదరావు తీర్పును రిజర్వ్ చేశారు. ఈరోజుతో అనర్హత ఎమ్మెల్యేల పిటీషన్లపై విచారణ ముగిసింది. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు తమ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి మారినట్లు బీఆర్ఎస్ వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఇప్పటి వరకూ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాదరావు తీర్పు చెప్పారు. ఇక కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలోనే తీర్పు చెప్పాల్సి ఉంది. అయితే కడియం శ్రీహరి విషయంలో ఏమో గాని దానం నాగేందర్ పై మాత్రం ఖచ్చితంగా అనర్హత వేటు పడే అవకాశాలున్నాయని చెబుతున్నారు.దానం నాగేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు సిద్ధమయినట్లే సమాచారం. సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున దానం నాగేందర్ విషయంలో అనర్హత వేటు పడటం ఖాయమన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తుంది. సాంకేతికంగా ఆధారాలుండటం వల్లనే దానం నాగేందర్ అనర్హత వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయ నిపుణులు కూడా చెబుతున్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారుగా నిలిచారు. అయితే మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కండువాలు కప్పుకున్నప్పటికీ వారికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం మాత్రం ఇవ్వలేదు. దానం నాగేందర్ విషయం మాత్రం డిఫరెంట్.ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్



పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ సాంకేతికంగా కాంగ్రెస్ లో చేరినట్లేనని న్యాయనిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. అందుకే తొలి నుంచి దానం నాగేందర్ ఒక్కరిపై వేటు పడే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతుంది. మరొకవైపు ఇప్పటికే హైదరాబాద్ నగరంలో కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన నేపథ్యంలో ఖైరతాబాద్ కు కూడా ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మాత్రం రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. అయితే అనర్హత వేటుపడినా ఆరునెలల్లో ఉ ప ఎన్నిక జరగాల్సి ఉంటుంది. అయితే స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది

# స్విమ్స్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు (మార్చి 8వ నుండి 14 తేదీ వరకు) లో భాగంగా 09.03.2026 వ తేది సోమవారం ఉదయం 9.00 గంటలకు ఎన్.టి.ఆర్ సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ మ్యారథాన్‌ను నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ గారు తెలియజేశారు.



ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్లకోమా అంటే నీటి కాసుల వ్యాధి అని అర్థం. ఇది కంటి వెనుక భాగంలో ఉన్న ఆప్టిక్ నర్వ్‌ని దెబ్బతీసే కంటి వ్యాధి. దీని వల్ల దృష్టి కోల్పోవడం, శాశ్వత అంధత్వం వంటివి ఏర్పడుతాయని పేర్కొన్నారు. గ్లకోమా వచ్చిన వారికి కంటిలోని ఒత్తిడి పెరుగుతుందని, దృష్టిలోపం ఏర్పడుతుందని అలాగే కంటి మూలంలోని పక్కకు మరియు దూరం వస్తువులను గుర్తించడంలో ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటువంటి లక్షణాలు కలిగినవారు వైద్యులను సంప్రదించి లేజర్ చికిత్స, ట్రాబెక్యూలెక్టమీ, మైక్రో ఇన్వాసివ్ గ్లకోమా సర్జరీ ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చునని అలాగే 40సం? ఉన్న ప్రతి ఒక్కరు గ్లకోమా పరీక్షలు చేసుకోవడం మంచిదని తెలియజేశారు.

ఈ ర్యాలీ స్విమ్స్ ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు గ్లకోమాను అరికట్టండి కంటి చూపును కాపాడుకోండి, గ్లకోమా వలన మీ జీవితాన్ని చీకటి మయం చేసుకోకండి మీ కంటి చూపును హరించకముందే గ్లకోమాను అరికట్టండి. ఈ సంవత్సరం థీమ్ ''జనితిబితినిణ టనీతీ జీ ఉ శ్రీజీబీఇనీఎజీ-ఈతీవవ చినీతీశ్రీట'' అనే నినాదాలతో కొనసాగింది.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డా? అలోక్ సచిన్, ఆర్.ఎం.ఓ.లు డా? కోటిరెడ్డి, డా? సతీష్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా? ఉషాకళావత్, ఆప్తమాలజీ విభాగాధిపతి డా? రమ్య దీప్తి, ప్రొఫెసర్ డా? శ్రీహరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా? ప్రభంజన్ కుమార్, వైద్యులు డా? వినీత, డా? తేజస్విని, డా? శ్రావ్య, ఆప్తమాలజీ టెక్నిషియన్లు మురళి, అర్జున్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్పై ప్రత్యేక డ్రైవ్ పాల్గోన్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ మార్చి9,

ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో బాగంగా ఈరోజు కలెక్టరేట్ లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్పై ప్రత్యేక డ్రైవ్ ను ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ, ట్రెజరీ, ఆర్డీఓ, సిపిఓ కార్యాలయాలను సందర్శించి అధికారులకు పారిశుద్యం, ఫైల్ ల నిర్వహణ పై పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పెండింగ్లో ఉన్న ఫైళ్లను సత్వరమే పరిష్కరించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతిరోజూ అధికారులు కనీసం ఒకటి నుండి రెండు గంటల సమయాన్ని తమ కార్యాలయ ప్రాంగణాల శుభ్రతకు కేటాయించాలని ఆదేశించారు. కార్యాలయాల్లో పేరుకుపోయిన పాత సామాన్లు, విరిగిన ఫర్నీచర్, స్క్రాప్ను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేశారు. కార్యాలయాలు లోపల, వెలుపల ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కేవలం శుభ్రతకే పరిమితం కాకుండా, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయాల్లో ఫైళ్లను ఇక్కడక్కడ పడేయకుండా రికార్డు రూముల్లో లేదా రాక్స్ పద్ధతిగా అమర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత కాలపరిమితి ముగిసిన ఫైళ్లను డిస్పోజ్ చేయాలని, ముఖ్యమైన ఫైళ్లను భద్రపరచాలని సూచించారు. పెండింగ్ ఫైళ్లను నిర్ణిత గడువులోగా క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఐదు రోజుల్లో పురోగతిని తానే స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్ శ్వేత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్కు గ్రామ సర్పంచుల మెమోరండం ? నిధుల కోసం వినతి

వికారాబాద్ మార్చి9,

వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండలం టేకులపల్లి మరియు ఎన్కతల గ్రామాల సర్పంచులు ఈరోజు జిల్లా కలెక్టర్ను కలిసి గ్రామ పంచాయతీలకు నిధుల సమస్యపై మెమోరండం సమర్పించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయని, తక్షణం నిధులు విడుదల చేయాలని వారు అధికారులను కోరారు.

సర్పంచులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఎన్నికలు సాధారణంగా రాజకీయ పార్టీల గుర్తులపై కాకుండా వ్యక్తిగత గుర్తులపై జరుగుతాయని తెలిపారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు సరైన నిధులు అందకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

టేకులపల్లి మరియు ఎన్కతల గ్రామ పంచాయతీలకు అవసరమైన నిధులు అందకపోవడం వల్ల తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక పనులు కూడా చేయడం కష్టంగా మారిందని సర్పంచులు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటే తక్షణమే నిధులు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా కూడా గ్రామాలకు రావాల్సిన నిధులు సరిగా రాకపోవడం వల్ల కార్మికులకు పనులు ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీలకు నిధులు కేటాయించాలని సర్పంచులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కూడా వారు కోరారు.

# బాచుపల్లిలో హైడ్రా కూల్చివేతలు

కుత్బుల్లాపూర్ మార్చి9,

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి లోని ప్రణీత్ ఆంటీలియా గేటేడ్ కమ్యూనిటీ గోడను హైడ్రా అధికారులు కూల్చివేసారు. కూల్చివేతలను ఆంటీలియావాసులు అడ్డుకున్నారు. మున్సిపల్ లో టాక్స్ కట్టించుకుంటూ ఈరోజు హైడ్రా అధికారులు వచ్చి మా గ్రేటర్ కమ్యూనిటీ గోడను పగలగొట్టి ఇందులో నుంచి ఎగ్జిట్ ఫోర్ వరకు దారి చేస్తామని చెప్పడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు.

మేమిక్కడ గత 15 సంవత్సరాలుగా ఇదే గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్నాం. కూల్చివేతలు అన్యాయమని అంటున్నారు.

# కొత్తగూడెంలో 2 కె రన్

భద్రాద్రి కొత్తగూడెం మార్చి9,

కొత్తగూడెం లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 2కే రన్ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, మున్సిపల్ కమిషనర్ సుజాత అధికారులు , విద్యార్థులు, సిబ్బంది పాల్గోన్నారు.

# పెళ్లి ఒత్తిడివిధి నిర్వహణలోనే తనువు చాలించిన వైద్యురాలు

పాలకొల్లు మార్చ్ 09:

వృత్తిరీత్యా ఎంతో మందికి ప్రాణదానం చేయాల్సిన ఒక యువ వైద్యురాలు అర్ధాంతరంగా తనువు చాలించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

కుటుంబ సభ్యులు కుదిర్చిన వివాహం చంద్రరేఖ కు ఇష్టం లేకపోవడమే ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పెళ్లి విషయంలో గత కొద్దిరోజులుగా చంద్రరేఖ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన ఆమె విధి నిర్వహణలో ఉంటూనే ప్రాణాంతక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి ప్రాంగణంలో ఆమె కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తోటి సిబ్బంది సైతం ఆమె మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. వైద్యురాలి ఆకస్మిక మృతి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసిన సభ్యులు

తిరుపతి సిటీ, మార్చ్ 09:

తిరుపతిలోని తాజ్ హోటల్ సమీపంలో ఆదివారం వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదికను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం కు వన్నియకుల క్షత్రియ నాయకులు మరియు వధూవరుల కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్. రాజన్, వన్నియకుల క్షత్రియ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియలు రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావాల్సిన అవసరం మరియు వన్నియకుల క్షత్రియులను ఏకతాటిపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదికను ఘనంగా నిర్వహించబడింది అని తెలిపారు. వన్నియకుల క్షత్రియులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగారు మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియుల్లో వెనుకబడిన వారికి ఆర్థిక సహాయం అందించడం, స్కాలర్షిప్ కార్యక్రమాలు నిర్వహించడం, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టడం, స్వంత వ్యాపారాలు ప్రారంభించాలి అనుకునే వారికి ఆర్థిక సహాయం అందించడం మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్స్ మునిరత్నం రెడ్డి, చిన్నారెడ్డి, తేజోవతి, వేణుగోపాల్, వామనమూర్తి, వన్నియకుల పెద్దలు, వన్నియకుల క్షత్రియ సోదరులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసారు.

# టీడీపీకి కార్యకర్తలే నిజమైన హీరోలు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టిడిపి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి.

### పార్టీ అభ్యున్నతికి మీరే స్ఫూర్తిగా నిలవాలి.

### డిసిసిబి చైర్మన్ ఎం సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు మార్చి9,

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన హీరోలని డిసిసిబి చైర్మన్ ఎం సూర్య నారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తల కృషియే ప్రధాన కారణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన టీడీపీ కార్యకర్తల సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపుకు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలే నిజమైన హీరోలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాబోయే కార్పొరేషన్ మున్సిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్ పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే గెలుపొందేలా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన ఆర్థిక విధ్వంసం తో పాటు రాష్ట్ర వెనుకబాటుకు కారణమైన విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధికి టిడిపి కార్యకర్తలే గ్రామాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# నూతన రహదారి బంగ్లా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తం



సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, మార్చి 9 :

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత జాతీయ రహదారిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన రహదారి బంగ్లా నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారులు భవనముల శాఖ ఆధ్వర్యంలో ఆయన 10 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృతనిత్యంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు,తహసిల్దార్ కృష్ణయ్య,మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వలనే ఫుడ్ పాయిజన్

## -బాద్యులపై చర్యలు తీసుకోవాలని అక్షర మహిళా మండలి డిమాండ్



మణుగూరు, మార్చి 09 (భారతశక్తి): పట్టణంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి బాలికల పాఠశాల వార్డెన్, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వలనే ఫుడ్ పాయిజన్ అయిందని రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. అస్వస్థతకు గురై ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిసి రెసిడెన్షియల్ లో వంటశాల, పరిశుభ్రత వాతావరణంలో లేకపోవడం, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించక పోవడం వలనే ఆహారం కలుషితమైదన్నారు. ఫుడ్ పాయిజన్ ఎందువలన జరిగిందో విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్ వార్డెన్, స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్ లో వండిన మాంసం వల్లనే ఫుడ్ పాయిజన్ అయ్యి ఇరవై మందికి పైగా అస్వస్థతకు గురైతే నలుగురిని మాత్రమే ఆస్పత్రిలో చేర్పించారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటి నుండి తెచ్చిన ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ అయ్యిందని బుకాయిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్, సిబ్బంది, మాంసాన్ని సప్లై చేసే కాంట్రక్టర్ పై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టాలని సరోజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గురిజాల వరలక్ష్మి, రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి ,లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ముద్దనూరు మండలంలో హాఫ్ మూన్ మోడల్‌పై కేడర్లకు శిక్షణ

కడప, భారత శక్తి ప్రతినిధి, మార్చి 09: వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరు డివిజన్‌లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో భాగంగా హాఫ్ మూన్ మోడల్ పై కేడర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముద్దనూరు మండలం బొందలకుంట పంచాయతీ పరిధిలోని బొడుగువారిపల్లి గ్రామంలో రైతు రామయ్య వారి పొలంలో ఈ శిక్షణ మరియు ప్రదర్శన కార్యక్రమం జరిగింది.

అనంతపురంలో చీఫ్ టెక్నికల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ (జు×ూ) లక్ష్మణ్ నాయక్ గారి మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన కేడర్లు, కడప జిల్లాలోని ప్రతి డివిజన్‌లో హాఫ్ మూన్ మోడల్‌ను అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్ధ చంద్రాకారంలో ఉండే ఈ హాఫ్ మూన్ మోడల్‌ను ముఖ్యంగా వర్షాధార భూములు, వాలుగా ఉన్న భూములు మరియు బీడు భూములలో అమలు చేయవచ్చని తెలిపారు. వాలుగా ఉన్న భూములలో వర్షపు నీరు బయటకు వెళ్లిపోవడం వల్ల సారవంతమైన మట్టి నష్టం జరుగుతుంది. ఈ హాఫ్ మూన్ మోడల్ ద్వారా వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేయడంతో పాటు సారవంతమైన మట్టిని కూడా సంరక్షించవచ్చని వివరించారు.



ఈ విధానం ద్వారా భూమిలో తేమ నిలిచి పంటలు సాగు చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, అలాగే భూమిలో ఉష్ణోగ్రత తగ్గింపుకు కూడా ఇది సహాయపడుతుందని తెలిపారు. దీని ద్వారా ఇప్పటివరకు బీడు భూములుగా ఉన్న భూములను తిరిగి సాగులోకి తీసుకురావడం సాధ్యమవుతుందని చెప్పారు.

అలాగే ఈ హాఫ్ మూన్ మోడల్‌లో పత్తి, కంది, ఆముదం, సజ్జ, అనప వంటి పంటలను విత్తన గుళికలు తయారు చేసుకుని విత్తడం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ కాలం పాటు పంటలను సాగు చేసి మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముద్దనూరు డివిజన్ కేడర్లు, ణవీమీం మరియు NFA మేరీ, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా అవగాహన పెంపొందించాలి: అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 09(భారత శక్తి): ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు ప్రజలు అప్రమత్తం అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.

వర్షాకాలం, వరదల సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో అవగాహన కల్పించనున్నాయి. ఎన్డిఆర్ఎఫ్ బృందాల అవగాహన కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంతో పాటు, వరద ప్రభావిత మండలాలలో ముందస్తు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల దృష్ట్యా, వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రకృతి వైపరీత్యాల పట్ల ముందస్తు అవగాహన కల్పిస్తే, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాల నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలను, స్థానిక ప్రజా ప్రతినిధులను, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, లైజనింగ్ ఆఫీసర్ జగదీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ప్రభాకర్, డి ఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేలంలో వాహనాలు : ఎక్సైజ్ ఎస్సై పి. లింగయ్య గౌడ్

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 09 (భారత శక్తి) : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ములుగు పరిధిలో వేరువేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను యధావిధిగా వేలం పాట నిర్వహించనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో ములుగు ఎక్సైజ్ ఎస్సై పి లింగయ్య గౌడ్ తెలిపారు. వేలం పాటలో 50 శాతం చెల్లించి పాల్గొనాలని, అదే రోజు మిగిలిన మొత్తము చెల్లించి వాహనాలను సొంతం చేసుకోవచ్చన్నారు. స్క్రాప్ వెహికల్స్ ను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లడం జరుగుతుందని. వేలంలో పొందిన వాహనదారులు తగిన జీఎస్టీలను చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాహనాల వేలం ను నేడు మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా ప్రొహెషన్ ఎక్సైజ్ అధికారి భూపాలపల్లి జిల్లా సమక్షంలో జరుగుతుందని తెలిపారు.

# మలేషియాలో అక్రమంగా ఉన్న భారతీయులకు హెచ్చరిక

## -- ఏప్రిల్ 30లోపు దేశం విడిచిపోవాలని సూచన.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 09(భారత శక్తి) సరైన వీసా పత్రాలు లేకుండా లేదా వీసా గడువు ముగిసినా మలేషియాలోనే కొనసాగుతున్న భారతీయ పౌరులకు అక్కడి ఎన్నారై సంఘాలు అత్యవసర హెచ్చరిక జారీ చేశాయి. మలేషియా ప్రభుత్వం కల్పించిన ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని ఎటువంటి చట్టపరమైన సమస్యలు లేకుండా భారత్‌కు తిరిగి రావాలని సూచించాయి.


2.0 పథకం అమలు

మలేషియా ప్రభుత్వం ప్రస్తుతం 'మైగ్రెంట్ రిపాట్రియేషన్ ప్రోగ్రామ్ 2.0' (గా=వీ 2.0) పేరుతో ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా పత్రాలు లేని విదేశీ వలసదారులు జైలు శిక్ష లేదా కఠిన విచారణలు ఎదుర్కోకుండా స్వదేశాలకు తిరిగి వెళ్లే అవకాశాన్ని కల్పిస్తున్నారు.

ఈ పథకం గడువు 2026 ఏప్రిల్ 30 వరకు మాత్రమే ఉండటంతో, ఆలోపు దరఖాస్తు చేసుకున్న వారు కేవలం నామమాత్రపు జరిమానా చెల్లించి చట్టబద్ధంగా స్వదేశానికి తిరిగి వెళ్లవచ్చు.

గడువు దాటితే కఠిన చర్యలు

ఏప్రిల్ 30 తర్వాత ఈ పథకాన్ని వినియోగించుకోని అక్రమ వలసదారులపై మలేషియా అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా తనిఖీలు చేపట్టి అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి అరెస్ట్ చేసే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అరెస్ట్ అయినట్లయితే భారీ జరిమానాలు, జైలు శిక్షలు కూడా ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపారు.




కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి

మలేషియాలో ఉన్న భారతీయుల కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని గమనించి, అక్కడ ఉన్న తమ బంధువులకు వెంటనే సమాచారం చేరవేసి, వారు గడువు లోపు భారత్‌కు తిరిగి వచ్చేలా ప్రోత్సహించాలని ఎన్నారై సంఘాలు కోరుతున్నాయి.

పాస్‌పోర్ట్ లేని వారికి ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు

పాస్‌పోర్ట్ పోవడం లేదా గడువు ముగియడం వంటి సమస్యలు ఉన్న భారతీయుల కోసం కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ ప్రత్యేకంగా 'ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు' (జుజ) జారీ చేస్తోంది. ఈ సర్టిఫికెట్‌తో పాస్‌పోర్ట్ లేకపోయినా వారు భారత్‌కు తిరిగి ప్రయాణించవచ్చు. దీనికి సంబంధించిన వివరాల కోసం అక్కడి ఎన్నారై సంఘాలు లేదా భారత హైకమిషన్‌ను సంప్రదించాలని సూచించారు.





# అదనపు కలెక్టర్ సీసీపై బాధితుల ఫిర్యాదు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 09(భారత శక్తి) నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు చెందిన సీసీ ముంతాజ్‌పై బాధితులు మొఖీమ్ అహ్మద్, సాదిక్ బేగ్ సోమవారం ఫిర్యాదు చేశారు.

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుత సీసీ ముంతాజ్ గతంలో సారంగాపూర్ మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించే సమయంలో అదే మండలంలోని గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి పథకం ఫైల్‌ను ఇచ్చి, సంబంధిత లబ్ధిదారుల నుంచి డబ్బులు తీసుకురావాలని చెప్పినట్లు ఆరోపించారు.

ఈ క్రమంలో లబ్ధిదారులు తమకు తెలియకుండా మొబైల్‌లో రికార్డు చేసి, సారంగాపూర్ తహసీల్దార్‌కు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తమపై కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు.

మొదట్లో ఈ వ్యవహారంలో తాము చూసుకుంటానని ఆర్ఐ హామీ ఇచ్చినప్పటికీ, తరువాత చేతులు ఎత్తేసారని బాధితులు ఆరోపించారు. తమను అనవసరంగా కేసుల్లో ఇరికించారని పేర్కొంటూ, ఈ వ్యవహారంలో సీసీ ముంతాజ్‌పై కూడా సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# భైంసాలో రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 09(భారత శక్తి): భైంసా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద Sub-Mission on Agricultural Mechanization (SMAM) పథకం కింద రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందజేశారు.



భైంసా, కుంటాల, కుభీర్ మండలాలకు చెందిన పలు గ్రామాల రైతులకు స్ప్రే పంపులు, రోటవేటర్లు వంటి ఆధునిక వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రికరణ ద్వారా రైతులపై పడుతున్న కార్మిక వ్యయం తగ్గడంతో పాటు సాగు పనులు వేగంగా పూర్తవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించుకోవచ్చని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటే చిన్న, మధ్య తరహా రైతులు కూడా ఆర్థికంగా బలపడతారని ఆయన అన్నారు.

పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నదని తెలిపారు. పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పించడం, సాంకేతిక సహాయం అందించడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంతంపల్లి గ్రామంలో పల్లెప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 09: బిక్నూర్ మండలం, అంతంపల్లి గ్రామం



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల పెరుగుదల, నిర్వహణ పనులను ఆయన సమీక్షించారు. పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు బాగా పెరిగేలా ప్రతిరోజూ నీరు పోయడం, పిచ్చిమొక్కలను తొలగించడం, చుట్టూ శుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి చెట్లుగా ఎదిగే వరకు నిరంతరంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు , ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను కాపాడాలని ఆయన కోరారు.

అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని కలెక్టర్ ఆరా తీశారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎల్ పీఓ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపండి: జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

వై ఎస్ ఆర్ కడప,మార్చి 09(భారత శక్తి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు.



సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు..ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు నమర్పించడంజరుగుతుందని వారికి నాణ్యమైన,సంతృప్తి స్థాయి లో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ను ఇచ్చి నిర్వహిస్తోందని,ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.

1) కడపకు చెందిన షేక్ సలీమ్ గారు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు.

2) కమలాపురం మండలం కలసపాడు గ్రామానికి చెందిన జి. అనంతనాయుడు గారు రేషన్ కార్డులో తమ కూతురు పేరును నమోదు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు.

3) కమలాపురం మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిన్న ఓబులేసు గారు కొత్త పైప్‌లైన్ కనెక్షన్ కోసం అర్జీ సమర్పించారు.

4) జమ్మలమడుగు మండలానికి చెందిన లక్కిరెడ్డి సాంబశివరెడ్డి గారు రాస్తాకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు.

5) పెండ్లిమర్రి మండలం గంగపేరూరు గ్రామానికి చెందిన మామిడి మురళి మోహన్ గారు తమ వ్యవసాయ భూమిలో బోరు అవసరార్థం విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు.

6) రాజంపేట మండలానికి చెందిన యం. మల్లికార్జున గారి తండ్రి ఆర్టీసీలో పని చేస్తూ స్వచ్ఛంద విరమణ (వాలంటరీ రిటైర్మెంట్) పొందారు. ఆయనకు పెన్షన్ మంజూరు చేసి త్వరితగతిన న్యాయం చేయవలసిందిగా అర్జీ సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, కో-ఆపరేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 09: సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రధాన మంత్రి - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్ ను ఆవిష్కరించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టిజిఆర్ఈడిసిఓ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు.

మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి 5 సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని , ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్-రెవెన్యూ .వి. విక్టర్, ఏసిఎల్ బి మధుమోహన్ , జిల్లా ప్రజా సంబంధాల అధికారి తిరుమల, టిజిఆర్ఈడిసిఓ జిల్లా మేనేజర్ ఈ. రమణ, ఎఫ్ఓ జగదీప్ రామ్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 09: జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు వచ్చాయి. ??



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు.

ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపిడిఓలు) మండల పంచాయతీ అధికారులు (ఎంపీఓలు)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.

నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటీ ధార్వాడ్ విద్యార్థికి 'పీఎం యశస్వి' స్కాలర్‌షిప్ ద్వారా ఊరట

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, మార్చి 9:

ధార్వాడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (×××) విద్యార్థి రాకేశ్ గడుపూడి, 'పీఎం యశస్వి' (గ్రావీ̄ూూూూ౦×) పథకం కింద ఆర్థిక సాయం పొందిన తర్వాత తన కృతజ్ఞతను తెలుపుతూ ప్రధానమంత్రికి లేఖ రాశారు. చదువుకునే సమయంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందుల నుండి ఈ స్కాలర్‌షిప్ తనకు ఎంతో ఊరటనిచ్చిందని, దీనివల్ల తాను పూర్తి ఆత్మవిశ్వాసంతో చదువుకోగలుగుతున్నానని ఆయన పేర్కొన్నారు.

?అతను రాసిన లేఖ కేవలం ధన్యవాదాలు తెలపడమే కాకుండా, సరైన సమయంలో అందే మద్దతు ఎంత ముఖ్యమో మరియు 'పీఎం యశస్వి' వంటి పథకాలు క్షేత్రస్థాయిలో సామాన్యులపై ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలియజేసింది. అంతకుముందు రాకేశ్ ప్రధానమంత్రికి రాసిన లేఖలో, తాను ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చానని, తన చదువుకు స్కాలర్‌షిప్‌లు చాలా కీలకమని వివరించారు.

?కాలేజీ మొదటి సంవత్సరంలో ఈ పథకం గురించి తనకు తెలియదని, ఆ తర్వాత తెలుసుకుని రెండో సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల నుండి దరఖాస్తుకు ఆమోదం లభించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం (సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ) నుండి రావాల్సిన తుది ఆమోదం 2025 జనవరి నుండి పెండింగ్‌లో ఉండిపోయింది.

?ప్రధానమంత్రి సాయం కోరుతూ రాసిన లేఖలో, ఈ ఆలస్యం వల్ల తనకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అది తన చదువుపై శ్రద్ధ పెట్టనీయకుండా చేస్తోందని రాకేశ్ పేర్కొన్నారు. తనలాంటి అర్హులైన విద్యార్థులు కేవలం ప్రక్రియలో జరిగే ఆలస్యం వల్ల ఇబ్బందులు పడకుండా చూడాలని, ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విన్నవించారు.

?సమస్య పరిష్కారమై, స్కాలర్‌షిప్ మంజూరైన తర్వాత, రాకేశ్ 2025 డిసెంబర్‌లో మళ్ళీ ప్రధానమంత్రికి లేఖ రాస్తూ తన గౌరవాన్ని, కృతజ్ఞతను చాటుకున్నారు. పారదర్శకమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (+తీఅవఝఅఎవ =వంతీవంయిఖ్రీ) పోషించిన పాత్రను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

?ఆయన మాటల్లోనే చెప్పాలంటే.. "మీ అభిమానిగా, అందరినీ కలుపుకునిపోయే భారత్‌ను నిర్మించడంలో మీకున్న దార్శనికత, నిబద్ధత నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. 'పీఎం గ్రీవెన్స్ పోర్టల్' వంటి వేదికల ద్వారా దేశ యువత పట్ల మరియు పారదర్శక పాలన పట్ల మీకున్న కట్టుబాటు స్పష్టంగా కనిపిస్తోంది".

?సమస్య పరిష్కారం కావడంపై స్పందిస్తూ, ఈ స్కాలర్‌షిప్ మద్దతు తనకు మరియు తన కుటుంబానికి ఎంతో విలువైనదని, దీనివల్ల తాను ధైర్యంగా చదువుకోగలనని రాకేశ్ రాశారు. విద్యార్థులు మరియు సామాన్య పౌరుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు ఆయన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# అది నిశ్చితార్థం కాదు.. కాబోయే భార్యని పరిచయం చేసిన బెల్లంకొండ





హైదరాబాద్: నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ (Bellamkonda Sai Sreenivas) తనకు కాబోయే సతీమణి కావ్యను అభిమానులకు పరిచయం చేశారు. ఆమెతో ఉన్న ప్రేమానుబంధాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'నిశ్చితార్థం జరిగిందా' అని ప్రతి ఒక్కరూ అడుగుతున్నారని, ఆదివారం జరిగింది చిన్న వేడుక మాత్రమేనని తెలిపారు. సంబరాలు ఇప్పుడే మొదలయ్యాయని త్వరలోనే తేదీలను ప్రకటిస్తానని వెల్లడించారు. ''కావ్యమ్మకు... జీవితానికి ఉన్న అందమైన సమయం.. నా ప్రపంచంలోకి నిన్ను తీసుకొచ్చింది. నా జీవితంలోకి వచ్చినందుకు, సరైన సమయంలో నాపై విశ్వాసం ఉంచినందుకు, పాజిటివిటీ, రోజూ లెక్కలేనన్ని చిరు నవ్వులను నింపినందుకు థాంక్స్. నీ మోముపై కూడా చిరునవ్వులను ఎప్పటికీ వాడిపోనీయను. మనం ఎప్పటికీ కలిసి ఉండే క్షణం కోసం వేచి చూస్తున్నా. ప్రేమతో నీ శ్రీని''అని పేర్కొన్నారు. అభిమానుల ప్రేమ, సహకారమే తన ప్రపంచమని హార్ట్ సింబల్ జోడించారు. ఆదివారం జరిగిన వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్త తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. శ్రీనివాస్‌కు కాబోయే భార్య పేరు కావ్య. హైదరాబాద్‌కు చెందిన ఆమెకు సినీ రంగంతో సంబంధం లేదు. ప్రముఖ న్యాయవాది కుమార్తె. కొన్నాళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. నిర్మాత బెల్లంకొండ సురేశ్ తనయుడైన సాయి.. వరుస చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం 'హైందవ', 'టైసన్ నాయుడు' సినిమాల్లో నటిస్తున్నారు.

'ఫ్లవర్ కాదు ఫైర్'..

## ముందు చెప్పింది నేనే.. కానీ

: మంచు లక్ష్మి



హైదరాబాద్: 'పుష్ప' అంటే ఫ్లవర్ అనుకుంటివా ఫైర్.. ఈ డైలాగ్ ఎంత ఫేమస్ అయిందో చెప్పనవసరం లేదు. తొలుత ఈ డైలాగ్‌ను వేరే సినిమాలో తాను చెప్పానని అంటున్నారు నటి మంచు లక్ష్మి. తాను కీలక పాత్ర పోషించిన 'లేచింది మహిళాలోకం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడారు. ఈ సినిమాలోనే ఆ డైలాగ్ చెప్పానని తెలిపారు. ''ఇది 'పుష్ప' రిలీజ్‌కు ముందు పూర్తిచేసిన చిత్రం. దర్శకుడు సుకుమార్ గారికి నేను చెప్పదలచుకుంది ఏంటంటే.. ఫ్లవర్ కాదు ఫైర్ అని ముందు నేనే చెప్పానండీ. కానీ, అప్పటికి మా డైలాగ్ విడుదల కాలేదు. 'పుష్ప' డైలాగ్ వినగానే.. నాదే అనిపించి, చాలా ఫీల్ అయ్యా'' అని పేర్కొన్నారు. 'లేచింది మహిళాలోకం'లో ఆమె.. పుష్ప పాత్రలో నటించడం గమనార్హం. అనన్య నాగళ్ల, శ్రద్ధాదాస్, హరితేజ, హేమ తదితరులు నటించిన ఈ సినిమా ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సినిమాలో తాను మంచి కామెడీ పండించినట్లు లక్ష్మి తెలిపారు. సీరియస్ సబ్జెక్ట్‌ను కామెడీగా చెబితేనే చాలామంది వింటారన్నారు. సినిమాని సినిమాగానే చూడాలని కోరారు. ప్రస్తుతానికి సినిమాలు నిర్మించే ఉద్దేశం లేదని, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కథలు పంపొద్దంటూ విజ్ఞప్తి చేశారు.

రివ్యూ కమిటీ స్క్రీనింగ్ వాయిదా..

## 'జన నాయగన్' మరింత ఆలస్యం

విజయ్ హీరోగా తెరకెక్కిన 'జన నాయగన్' సినిమా విడుదలకు చిక్కులు తప్పడం లేదు. జనవరిలో ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో చివరి నిమిషంలో వాయిదా పడింది. ప్రస్తుతం దీన్ని రివైజింగ్ కమిటీకి పంపిన విషయం తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ కోసం నేడు ఈ సినిమాను సీబీఎఫ్‌సీ రివైజ్ కమిటీ వీక్షించాల్సి ఉంది. అయితే, కమిటీలో ఓ సభ్యుడి అనారోగ్యం కారణంగా చివరి నిమిషంలో స్క్రీనింగ్ వాయిదా పడింది. తదుపరి తేదీ కూడా చెప్పకపోవడంతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అన్ని సమస్యలు తీరితే ఫిబ్రవరిలో దీన్ని విడుదల చేయాలని చిత్రబృందం భావించింది. ఆతర్వాత ఏప్రిల్‌లో రిలీజ్‌కు ప్లాన్ చేసింది. ఇంకా రివ్యూ కమిటీ వీక్షించి రిపోర్ట్ ఇవ్వకపోవడంతో ఏప్రిల్‌లో కూడా సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. మరోవైపు విజయ్ పుట్టినరోజు నాడు దీన్ని ప్రేక్షకుల ముందుకుతీసుకురావాలనే ఆలోచన ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. జూన్ 22న ఆయన పుట్టినరోజు కావడంతో జూన్ 18న దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

ఆసియాలోనే అతిపెద్ద డాల్బీ సినిమా థియేటర్..

## ఇప్పుడు హైదరాబాద్‌లో..!





ఓటీటీలు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో అద్భుతమైన కథ, కథనాలు లార్జర్ దేన్ లైఫ్ ఎలిమెంట్స్ ఉంటేనే ప్రేక్షకుడు థియేటర్‌కు వస్తున్నాడు. తెలుగు సినీ పరిశ్రమ సైతం సరికొత్త హంగులతో సినిమాలను తీర్చిదిద్దుతోంది. అధునాతన సాంకేతికత సాయంతో సినిమాలను రూపొందిస్తూ తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తోంది. ఇప్పటికే రామోజీ ఫిల్మ్‌సిటీ వంటి ప్రపంచస్థాయి స్టూడియోలకు నెలవైన హైదరాబాద్‌లో ఇటీవలే మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని తీసుకొచ్చారు. ఇప్పుడు మరో అడుగు ముందుకువేస్తూ తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి డాల్బీ సినిమా థియేటర్ అందుబాటులోకి రానుంది. 'అల్లు సినిమాస్'లో ఆసియాలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్ కలిగిన థియేటర్ ప్రారంభానికి సిద్ధమైంది. ఈ థియేటర్ విశేషాలను అల్లు సినిమాస్ టీమ్ అధికారికంగా పంచుకుంది.


# సినిమా

పార్థిబన్‌కు

## త్రిష కౌంటర్

నటి త్రిషాకృష్ణన్‌పై నటుడు ఆర్ పార్థిబన్ చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చకు దారి తీశాయి. ఇటీవల జరిగిన ఒక సినీ అవార్డు కార్యక్రమంలో పార్థిబన్ మాట్లాడుతుండగా త్రిషా ఫోటోను తెరపై ప్రదర్శించారు. ఆ సందర్భంలో ఆమె పేరు ప్రస్తావించకుండా, ఆమె పోషించిన 'కుందవై' పాత్రను ఉద్దేశిస్తూ "ఈ కుందవైని కొద్ది రోజులు ఇంట్లోనే ఉంచాలి.. బయటకు రానివ్వకపోవడం మంచిది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీనిపై స్పందించిన త్రిషా సామాజిక మాధ్యమ వేదికలో ఘాటుగా స్పందించారు. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తన పేరు, ఫోటోను చివరి నిమిషంలో ఒక వ్యక్తి అభ్యర్థనపై నిర్వాహకులు చేర్చారని వారు తనకు తెలియజేశారని పేర్కొన్నారు. మైక్రోఫోన్ చేతిలో ఉండటం వల్ల మాట తెలివైనదిగా మారదని, అవగాహన లేకుండా మాట్లాడిన వ్యక్తి అని అందరికీ అర్థమైపోతోందని అన్నారు. ఇటీవల చెన్నైలో నిర్మాత కల్పతి ఎస్. సురేష్ కుమారుడి పెళ్లి విందులో త్రిషా, నటుడు విజయ్ కలిసి ఒకే కారులో వచ్చి పాల్గొనడం పెద్ద చర్చకు దారి తీసింది. ఈ ఘటనతో వీరిద్దరి సంబంధంపై సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. ఇదే సమయంలో విజయ్ భార్య సంగీత సోర్నలింగం డిసెంబర్ 2025లో విడాకుల కోసం దరఖాస్తు చేసిన విషయం ఫిబ్రవరి 27న బయటకు రావడంతో గాసిప్స్ మరింత పెరిగాయి.





# ప్రతి రోజూ ఉమెన్స్ డేనే..

సినీ రంగంలో ఎదుగుతున్న యువ నటి భాగ్యశ్రీ బోర్సే మరోసారి తన అందం, సౌమ్యతతో అభిమానులను ఆకట్టుకుంది. ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు వైరల్ గా మారాయి. పచ్చని ప్రకృతి మధ్య లేత నారింజ రంగు సంప్రదాయ దుస్తుల్లో ఆమె ఎంతో సొగసుగా కనిపించింది. మృదువైన అలంకరణతో ఉన్న దుస్తులు, అలవోకగా వాలిన దుపట్టా ఆమె రూపానికి మరింత అందాన్ని జోడించాయి. చిరునవ్వుతో, సహజమైన భంగిమలతో తీసిన ఈ ఫొటోలు అభిమానులను వెంటనే ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలను షేర్ చేస్తూ.. మహిళల గొప్పతనాన్ని గుర్తు చేసే సందేశాన్ని కూడా వెల్లడించింది భాగ్యశ్రీ. ప్రతి రోజూ మహిళల రోజేనని, చిన్న హృదయాల్లో అపారమైన ధైర్యం, ప్రేమతో కుటుంబాన్ని, సమాజాన్ని నిలబెట్టే రాణులే మహిళలని ఆమె పేర్కొంది. వరుస అవకాశాలతో ముందుకు సాగుతున్న భాగ్యశ్రీ బోర్సే సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటూ ముందుకు సాగుతోంది.



## భారీ పారితోషికం



పురాణ, ఇతిహాస ఘట్టాలను, సైన్స్ ఫిక్స్ కి జతచేసి నాగ్‌అశ్విన్ తెరకెక్కించిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ డ్రామా కల్కి 2898 ఏడీ. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథా నాయకుడిగా నటించిన ఈ మూవీలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలక పాత్రల్లో కనిపించిన విషయం తెలిసిందే. బాక్సీఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లను రాబట్టిన ఈ మూవీకి సీక్వెల్ ను ప్రస్తుతం రూపొందిస్తున్నారు. గత కొన్ని రోజులుగా బిగ్ బీ, కమల్ హాసన్‌లపై కీలక ఘట్టాలు చిత్రీకరిస్తున్నారు. పార్ట్ 1లో సుప్రీమ్ యాష్కిన్‌గా చాలా తక్కువ సమయమే కనిపించి అందరినీ సర్‌ప్రైజ్ చేసిన కమల్‌హాసన్ క్యారెక్టర్ నిడివి పార్ట్ 2లో మాత్రం ఎక్కువగా ఉంటుందట. ఆయన క్యారెక్టరే ప్రధానంగా సాగుతుందట. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ మూవీ కోసం రూ.150 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# "స్పెక్ట్రోస్కోపిక్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ అంశంపై అవగాహన సదస్సు




హైదరాబాద్, మార్చి 09 (భారత శక్తి): ఉస్మానియా యూనివర్సిటీలోని ఫిజిక్స్ విభాగంలో "స్పెక్ట్రోస్కోపిక్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ (STADI2026)" అనే అంశంపై ఐదు రోజుల వర్క్‌షాప్ నేడు (9 మార్చి 2026) ఉదయం ఘనంగా ప్రారంభమైంది. రుసా (రుసా 2.0) సహకారంతో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఆధునిక స్పెక్ట్రోస్కోపిక్ పద్ధతులు శాస్త్రీయ పరిశోధనలలో వాటి అప్లికేషన్లపై అవగాహనను పెంచడం.

**ప్రారంభోత్సవ విశేషాలు:**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక శాస్త్రీయ పరిశోధనలలో స్పెక్ట్రోస్కోపీ వంటి అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులకు ప్రాధాన్యత పెరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువ పరిశోధకులు తమ పరిశోధనా నైపుణ్యాలను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి విద్యా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.గౌరవ అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ బి.లావణ్య (డీన్, డెవలప్‌మెంట్ & యూజీసీ అఫైర్స్) మరియు సీనియర్ ప్రొఫెసర్ ఎం. విజ్జులత (ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్) మాట్లాడుతూ, ఫ్యాకల్టీ సభ్యులకు, పరిశోధకులకు మరియు విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న శాస్త్రీయ పరికరాలు మరియు ఆధునిక పరిశోధనా పద్ధతులపై అవగాహన కల్పించడంలో ఇలాంటి వర్క్‌షాప్‌ల ప్రాముఖ్యతను వివరించారు.

**కీలక ప్రసంగాలు:**

ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయన తన స్వాగత ఉపన్యాసంలో అతిథులను, వక్తలను మరియు ప్రతినిధులను ఆహ్వానిస్తూ.. సైన్స్ అండ్ టెక్నాలజీలోని వివిధ రంగాలలో పదార్థాల నిర్మాణం, కూర్పు మరియు లక్షణాలను అర్థం చేసుకోవడంలో స్పెక్ట్రోస్కోపీ పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు.వర్క్ షాప్ కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. కళ్యాణలక్ష్మి కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తూ, ఈ ఐదు రోజుల వర్క్‌షాప్‌లో వివిధ సంస్థల నిపుణులు వివిధ స్పెక్ట్రోస్కోపిక్ పద్ధతులు మరియు డేటా విశ్లేషణపై ఉపన్యాసాలు మరియు ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహిస్తారని తెలిపారు. చివరగా, కోకన్వీనర్ డాక్టర్ రవీందర్ రెడ్డి బుట్రెడ్డి వందన సమర్పణ చేస్తూ, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ముఖ్య అతిథికి, గౌరవ అతిథులకు, వక్తలకు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పరిశోధక విద్యార్థులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# భైంసా పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలి

: **మున్సిపల్ నూతన కమిషనర్ వై. నవీన్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 09(భారత శక్తి) నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ నూతన కమిషనర్ వై. నవీన్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న **"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"**లో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం కింద సోమవారం ఉదయం ఆయన భైంసా పట్టణంలోని పలు ప్రధాన వీధులు, కాలనీల్లో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని వివిధ ప్రాంతాలను సందర్శించిన కమిషనర్ అక్కడ జరుగుతున్న శుభ్రత పనులపై సమీక్ష నిర్వహించారు. వీధులలో ఎక్కడైనా చెత్తాచెదారం పేరుకుపోకుండా వెంటనే తొలగించాలని, కాలువలు మరియు రహదారుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. ప్రతి రోజు నిరంతరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించి పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ సిబ్బందిపై ఉందని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని కాలనీలు, ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో కూడా సమానంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు అనేక వ్యాధులను నివారించవచ్చని కమిషనర్ వివరించారు. అందువల్ల మున్సిపల్ సిబ్బంది తమ బాధ్యతలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రతి రోజు పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట ప్రత్యేక చర్యలు తీసుకుని పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దాలని కూడా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా పట్టణాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు పరిశుభ్రతపై మరింత దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 09(భారత శక్తి) పెంబి బ్లాకు ప్రగతిపై సెమినార్ వేదికగా ప్రసంగం.ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో పెంబి ప్రగతి సాధ్యమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌళిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# న్యాయస్థానంలోనే 'చీకటి' వ్యవహారం!

- * **రికార్డుల అదృశ్యం.. నిందితులతో సిబ్బంది కుమ్మక్కు?**
- * **రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ కోర్టులో కలకలం రేపుతున్న న్యాయవాది ఫిర్యాదు**




హయత్నగర్, మార్చి 10: భారతశక్తి : న్యాయమే కదా ఆశ్రయం అని నమ్మిన సామాన్యుడికి, ఆ న్యాయం జరిగే చోటే అన్యాయం జరిగితే ఎలా ఉంటుంది? తాజాగా రంగారెడ్డి జిల్లా, హయత్నగర్లోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ VII అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో చోటుచేసుకున్నట్లుగా చెబుతున్న ఒక సంఘటన న్యాయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసులో కోర్టు ఉత్తర్వులే అదృశ్యమయ్యాయని, ఈ మొత్తం వ్యవహారంలో కోర్టు సిబ్బంది, నిందితుడు మరియు ఆయన తరపు న్యాయవాది కుమ్మక్కయ్యారని హైకోర్టు న్యాయవాది బి. సుభాష్ హయత్ నగర్ కోర్టు జడ్జి గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని విశ్వసనీయ సమాచారం..

**ఏమిటా కేసు?**

వనస్థలిపురం పోలీసుల ఎఫ్.ఐ.ఆర్ నం. 672/2022కి సంబంధించి తుది నివేదికలో 'యాక్షన్ డ్రాప్డ్' (Action dropped) అని పేర్కొన్న నేపథ్యంలో, కోర్టు నిబంధనల ప్రకారం ఫిర్యాదుదారుడైన జి. రాజుకు 2023 జనవరి 10న నోటీసులు జారీ అయ్యాయి. అప్పటి నుంచి ఈ కేసు విచారణలో భాగంగా కోర్టు డోకెట్లో స్పష్టమైన ఆదేశాలు నమోదయ్యాయి. 2023 ఫిబ్రవరి 20న ఫిర్యాదుదారుడు కోర్టుకు హాజరై ప్రొటెస్ట్ పిటిషన్ కోసం సమయం కోరగా, కోర్టు ఆ విన్నపాన్ని స్వీకరించి కేసును మార్చి 2, 2023కి వాయిదా వేసింది.

**తప్పుదారి పట్టించే ప్రయత్నం!**

నిర్ణీత తేదీన, అంటే 02032023న ఫిర్యాదుదారుడు వకాలత్ దాఖలు చేసినా, పిటిషన్ సమర్పించలేదు. దీంతో సదరు కేసును ముగింపు (closed) చేస్తూ గౌరవ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఆ ఫైల్ రికార్డు సెక్షన్కు వెళ్లాల్సి ఉండగా, అంతా తలకిందులైంది. కోర్టు సిబ్బంది కొంతమంది, నిందితుడు జి. రాజు మరియు ఆయన తరపు న్యాయవాది ఎ. రాధికతో కుమ్మక్కై, ఆ కీలక ఉత్తర్వులను దాచిపెట్టారని న్యాయవాది సుభాష్ తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది జూలై 17న, పూర్తిగా వాస్తవాలను తప్పుదారి పట్టించేలా అబద్ధపు సమాచారంతో కూడిన నోట్ను తిరిగి ప్రిసైడింగ్ ఆఫీసర్ ముందు ఉంచారని ఆయన ఆరోపించారు.

*** న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం:**

"న్యాయస్థానంలోనే ఇలాంటి చీకటి ఒప్పందాలు జరగడం ఆందోళనకరం. ఇది సామాన్యుడికి చట్టంపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని సుభాష్ ఆవేదన చెందారు. జరిగిన ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన సిబ్బందిని, నిందితుడు జి. రాజును, న్యాయవాది ఎ. రాధికను కఠినంగా శిక్షించాలని ఆయన కోరుతున్నారు. ఈ మొత్తం ఘటనపై రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి గారు తగిన చర్యలు తీసుకోవాలని, విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కోర్టు రికార్డుల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత కలిగిన వారే ఇలాంటి పనులకు ఒడిగడితే, సామాన్యుడికి దిక్కెవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దేవుడిగా భావించే జడ్జిగారు ఈ విషయంపై దృష్టి సారించి న్యాయ వ్యవస్థ అబాసుపాలు కాకుండా రక్షించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కలుషిత ఆహారంతో ముగ్గురు విద్యార్థినీలకు అస్వస్థత


- * **రాత్రి భోజనం చేసిన తర్వాత వాంతులు, కడుపునొప్పి**
- * **బిసి గురుకుల పాఠశాలలో ఘటన**
- * **ఏరియా ఆస్పత్రిలో చికిత్స**
- * **పరామర్శించిన ఎమ్మెల్యే, రాజకీయ పార్టీల నేతలు, విద్యార్థి, మహిళ సంఘాలు**



మణుగూరు మార్చి 09 (భారతశక్తి): కలుషితాహారం తిని ముగ్గురు బిసి గురుకుల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పితో బాధపడ్డారు. మణుగూరు కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో గల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాసం బాలికల పాఠశాల (ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ గర్ల్స్ స్కూల్)లో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. బిసి గురుకుల పాఠశాలలో ప్రస్తుతం 270 మంది విద్యార్థినీలు ఉండగా.. రాత్రి మెనూ ప్రకారం వండిన వంటలతో భోజనం చేశామని విద్యార్థినీలు చెపుతున్నారు. తిన్న తర్వాత విద్యార్థులు తరగతి గదులకు వెళ్లారు. భోజనం చేసిన తర్వాత 7వ తరగతి విద్యార్థినీలు ఒకొక్కరూ గా 10 మంది కడుపు నొప్పితో బాధపడుతూ వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారు. రాత్రి డ్యూటీ ఉపాధ్యాయులు మెడికల్ స్టాఫ్ తో చికిత్స అందించారు. మొత్తం 10 మందిలో ఏడుగురు కొలుకున్నారు. మిగతా ముగ్గురిని ఉపాధ్యాయురాలు సోమవారం ఉదయాన్నే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు మెరుగైన చికిత్స కోసం తరలించారు. ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, పిల్లలు వైద్యురాలు అస్వస్థతకు గురైన విద్యార్థినీలను పరీక్షించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని హాస్పిటల్ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు.

*** ఎమ్మెల్యే పాయం, విద్యార్థి, మహిళ సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు పరామర్శ**

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బేబి భవ్యశ్రీ, హర్షిత, రిషిత బిసి గురుకులం 7వ తరగతి విద్యార్థినీలను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, విద్యార్థి సంఘం నేతలు, రేణుకా అక్షర మహిళ మండలి సభ్యులు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ సభ్యులు రేగా కాంతారావు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. హాస్టల్ లో మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నారా.. అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. సమాచారం తెలుసుకునేందుకు ప్రిన్సిపాల్ కు చరవాణి ద్వారా రేగా, విద్యార్థి సంఘాలు సంప్రదించగా స్పందించక పోవడంతో వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రేగా డిమాండ్ చేశారు.



# కబ్జాకోరల్లో 'కాటి' భూములు..



* 'హైడ్రా'కు వెల్లువెత్తిన ఫిర్యాదులు
* ప్రజావాణిలో 32 వినతులు..
* చెరువుల అభివృద్ధిపై నగరవాసుల ఆశలు
* ప్రణీత్ ఆంటిల్యా అడ్డుగోడ తొలగింపు.. మల్లంపేట వాసులకు తీరిన తిప్పలు

హైదరాబాద్ మార్చి 9 (భారతశక్తి) : నగరంలో ఆక్రమణదారుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. సామాన్యుల స్థలాలనే కాదు.. కడతేరిన తర్వాత విశ్రమించే స్మశాన వాటికలనూ వదలడం లేదని 'హైడ్రా' ప్రజావాణిలో బాధితులు వాపోయారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు అందాయి. ప్రధానంగా స్మశాన వాటికల కబ్జా, చెరువుల పునరుద్ధరణ, పార్కుల పరిరక్షణపై వినతులు వెల్లువెత్తాయి.

* మల్లంపేటలో రహదారి క్లియర్.. 5 కి.మీ ప్రయాణం ఆదా

చాలాకాలంగా మల్లంపేట ప్రాంత నివాసితులను వేధిస్తున్న రహదారి సమస్యకు హైడ్రా పరిష్కారం చూపింది. బాచుపల్లి మండలం మల్లంపేటలోని 'ప్రణీత్ ఆంటిల్యా' గేటెడ్ కమ్యూనిటీ పేరిట 40 అడుగుల బహిరంగ రహదారికి అడ్డంగా నిర్మించిన ప్రహరీని అధికారులు సోమవారం కూల్చివేశారు. హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఇరుపక్షాలతో చర్చించి.. ఇది నిబంధనల ప్రకారం గేటెడ్ కమ్యూనిటీ కాదని తేల్చిన అనంతరం ఈ చర్యలు చేపట్టారు. దీంతో గతంలో 8 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ప్రయాణించాల్సిన బాధితులకు, ఇప్పుడు కేవలం 3 కిలోమీటర్ల దూరంలోనే ప్రగతినగర్ చేరుకునే వీలు కలిగింది. సుమారు 5 కిలోమీటర్ల దూరం తగ్గడంతో లక్ష్మీ శ్రీనివాస్ కాలనీ, గ్రీన్‌పార్కు, సాయినగర్ తదితర కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఇక్కడ యుద్ధప్రతిపాదికన బీటీ రోడ్డు పనులు కూడా ప్రారంభమయ్యాయి.

**ప్రజావాణిలో ప్రధాన ఫిర్యాదులు**

స్మశానాల కబ్జా: శంషాబాద్‌లోని ఎం.బి. మిషన్ కంపౌండ్‌లో శతాబ్ద కాలంగా ఉన్న క్రైస్తవ స్మశాన వాటిక భూమిని రికార్డులు మార్చి ఆక్రమిస్తున్నారని కమిటీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. చెరువుల అభివృద్ధి: యూసుఫ్‌గూడ కృష్ణాకాంత్ పార్కులోని చెరువును పునరుద్ధరించాలని, గుర్రపుడెక్క తొలగించి భూగర్భ జలాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని వాకర్స్ అసోసియేషన్ కోరింది. పార్కు స్థలాల రక్షణ: శేరిలింగంపల్లి సెంట్రల్ పార్క్ ఫేజ్ 1లో పార్కు భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రహరీని ధ్వంసం చేశారని కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ: రాజేంద్రనగర్ టీఎన్జీఓస్ కాలనీలోని సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదు అందింది. అందిన ఫిర్యాదులను హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య పరిశీలించి, వెంటనే క్షేత్రస్థాయి విచారణ జరిపి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో చెరువులను గొలుసుకట్టు పద్ధతిలో అభివృద్ధి చేసి, వరద ముప్పు లేకుండా చూడాలని పలు సంక్షేమ సంఘాలు విన్నవించాయి.





## సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ దాడులు

* లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇద్దరు సైబర్ క్రైం ఎస్ఐలు
* ప్రజలను రక్షించవలసిన రక్షకులే భక్షకులవుతున్నారు



ఎల్బీనగర్, మార్చి 09 (భారత శక్తి): ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏసీబి అధికారులు తనిఖీలు చేసారు. ఈ తనిఖీలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఇద్దరు ఎస్సైలు పట్టుబడ్డారు. కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్మడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు ప్రమోద్ గౌడ్, జటావత్ బాబునాయక్ వీరిరువు ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్నారు.ప్రజలను రక్షించే రక్షక భటులే భక్షకులవుతున్నారు. ఓ సైబర్ క్రైమ్ కేసు నిమిత్తం బాధితులను అరెస్ట్ చేయకుండా ఉండడంతో పాటు, బ్యాంక్ అకౌంట్ ఖాతాలను నిలిపి వేయకుండా ఉండడం కోసం, భాధితులను ముందుగా మూడు లక్షలు రూపాయలు లంచం డిమాండ్ చేశారు. బాధితులు ఒక లక్ష రూపాయలు ఇస్తామని ఒప్పుకున్నారు.సైబర్ క్రైం ఎస్ఐల దాష్టికం తట్టుకోలేక ఏసీబీని ఆశ్రయించడంతో ఏసీబీ హైదరాబాద్ రేంజ్ 2 డీఎస్పి గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఏసీబీ బృందం సభ్యులు సోమవారం దాడులు చేయగా బాధితుల నుండి రూ. 1 లక్ష లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఇద్దరు ఎస్సైలు పట్టుబడ్డారు. లంచం తీసుకున్న డబ్బులను స్వాధీనం చేసుకున్న అనంతరం సైబర్ క్రైమ్ స్టేషన్ లో ఏసీబి అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం ఇద్దరు ఎస్సైలను నాంపల్లిలోని ఏసీబి కోర్టు అడిషనల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరిచి రిమాండ్ తరలించారు. దర్యాప్తు కొనసాగిస్తామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని ఏసీబి అధికారులు తెలిపారు.

## స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పరిశీలించిన ఎంఎంసీ కమీషనర్

ఎల్బీనగర్, మార్చి 09 (భారత శక్తి): జనాలను మోసం చేస్తూ, కోట్ల రూపాయల ప్రజాధనం వృధా చేస్తూ,వారి స్వార్ధం కోసం, అనుకూలంగా ఉన్న వారికి ఉపయోగపడేలా స్ట్రోమ్ వాటర్ లైన్ వేస్తున్నారని, కానీ ఆ పేరు చెప్పి డ్రైనేజీ కోసమే పైపు లైన్లు వేస్తున్నారని, ఇది రియల్ ఎస్టేట్ కంపెనీకి ఉపయోగపడేలా ప్రజాధనం ఖర్చు చేస్తున్నారని, అలాగైతే రోడ్డు వెడల్పు కోసం రెడ్ మార్కులు వేసిన అధికారులు ఒక్కసారే రోడ్డు వైండింగ్ ను, పైపు లైన్లు వేయాలని కొందరు కేంద్ర పార్టీ ప్రతినిధులు, అదేమీ లేదు ప్రజల అవసరాల కోసం, వారి భవిష్యత్ కోసమే లైన్లు వేస్తున్నామని రెండు అధికార, జాతీయ రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న గొడవ, మధ్యలో జనాలకు నిద్ర లేకుండా చేస్తుంది. ట్రాఫిక్ కష్టాలతో, ఏ క్షణం ఎవరు వచ్చి మా ఇండ్లను కూలగొట్టి పోతారనే భయంతో సరూర్నగర్ ప్రజలు బిక్కుబిక్కుమంటున్న, ఈ సందర్భంగా ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సరూర్ నగర్ మండలం లింగోజిగూడ డివిజన్ ప్రియదర్శిని పబ్లిక్ పార్క్ వద్ద జరుగుతున్న స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పనులు,పాత పోస్ట్ ఆఫీస్ నుండి ప్రియదర్శిని పార్క్ వరకు కాలినడకన అన్నీ పరిశీలించుకుంటూ, శానిటేషన్, డస్ట్ బీన్ నిర్వాహణ, ఇంటింటికి చెత్త సేకరణ, వాణిజ్య దుకాణాలు, వీధి వ్యాపారం చేసే వారిని రోడ్డు మీద చెత్త వేయకుండా చెత్త ఆటో వారికి అటాచ్ చేయడం, విద్యుత్ స్థంభాల మీద వేలాడుతున్న కేబుల్ వైర్లను తొలగించడం గురించి తనతో ఉన్న అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సరూర్నగర్ సర్కిల్ 12, ఎల్బీనగర్ సర్కిల్ 13 ఇంచార్జి డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ఈఈ కార్తీక్, డిప్యూటీ ఈఈ చందన, రాంకీ ఎంఎంసీ అధికారి, ఎస్ఎస్ బుచ్చయ్య, ఎస్ఎఫ్ఏలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.








## ఎమ్మార్పీఎస్ ఛలో కలెక్టరేట్ ర్యాలీ విజయవంతం

ఎల్బీనగర్, మార్చి 09 (భారత శక్తి): మాదిగల అభ్యున్నతికై, వారి సంక్షేమ పథకాల సాధన కోసం మాదిగ దండోరా తలపెట్టిన ర్యాలీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ పిలుపు మేరకు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ధ్యావని నర్సింహా మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా జాతీయ అధ్యక్షురాలు ఆకారపు రుకమ్మ, జాతీయ కార్యదర్శి జీడి నర్సింహా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకపాక ఏసోబు, రాష్ట్ర మహిళా నాయకురాలు గంగావరి రమణమ్మ,రాష్ట్ర కార్యదర్శి సుంకారపు జలందర్,మొండికత్తి ఎల్లయ్య,ఏ. రవికుమార్,ఎల్బీ నగర్ అధ్యక్షులు పంతం ఉపేందర్,రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కూరపాటి జగదీశ్,వేముగంటి సంపత్,వీరమళ్ళ వెంకన్న, గడ్డం గణేష్,ధనలక్ష్మి,క్రాంతికుమార్,అంజయ్య,విష్ణు వర్ధన్,జిల్లా ముత్యాలు మాదిగ తదితరులు పాల్గొని జిల్లా అధికారికి వారి డిమాండ్లను తెలియజేశారు.

## బడంగ్‌పేటలో ముమ్మరంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'

* పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
* ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి: డిప్యూటీ కమిషనర్ సరస్వతి

బడంగ్‌పేట, మార్చి 9: భారత శక్తి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 16 పరిధిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా కొనసాగింది. డిప్యూటీ కమిషనర్ సి. సరస్వతి పర్యవేక్షణలో అన్ని డివిజన్లలోని ప్రభుత్వ సంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహించారు.

**ప్రభుత్వ సంస్థల్లో పారిశుధ్య పనులు**

కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణాలను సిబ్బంది శుభ్రం చేశారు. అలాగే దావూద్‌ఖాన్‌గూడ, రాజీవ్ గృహకల్పలోని








బస్తీ దవాఖానలు, నాదర్‌గుల్, చింతలకుంట, భాగ్యకలనగర్, చెల్లా లింగారెడ్డి నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలు, డ్వాక్రా భవనాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు.

**కాలనీవాసులకు అవగాహన**

అల్మాస్‌గూడలోని సి.ఎం.ఆర్ (CMR) కాలనీలో డిప్యూటీ కమిషనర్ స్వయంగా పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె పలు కీలక సూచనలు చేశారు. చెత్త సేకరణ: ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని కోరారు.

పన్నుల చెల్లింపు: నగర అభివృద్ధికి సహకరిస్తూ, ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ (SWM) ఎం. అభినయ్ కుమార్, ఏఈ గంగాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహా, పర్యావరణ ఇంజనీర్ రాము, మున్సిపల్ జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 09 (భారత శక్తి): జిల్లా కలెక్టరేట్ సమావేశంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 17, ఇందిరమ్మ ఇండ్లు 03, పెన్షన్ 15, ఉద్యోగల కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వాటిని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజల సమస్యలను పరిష్కార మార్గం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు,ఎంపీడీవోలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నంద్యాల జిల్లా కొత్త బురుజు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందని స్పష్టం చేశారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో రైతులు, పేదల భూములను లాక్కునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ ఆక్రమణల కోసమే గత ప్రభుత్వం 1.95 కోట్ల ఎకరాలను సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టిందని సీఎం మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి, రికార్డుల్లోని తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపై తమ ఫోటోలు వేసుకుని రూ.750 కోట్లు వృథా చేశారన్నారు. రైతుల సమక్షంలోనే కొలతలు వేసి, వారి ఆమోదంతోనే ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా కొత్త పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని, దీనివల్ల రికార్డులను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని, అధికారులు తప్పు చేసినా ఇట్టే తెలిసిపోతుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఇందుకోసం పూర్వోదయ పథకం కింద కేంద్రం రూ.30 వేల కోట్లు ఇస్తుందని తెలిపారు. కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిందని, కూటమి ప్రభుత్వం ఛార్జీలు పెంచబోదని హామీ ఇచ్చారు. అలాగే, తిరుపతి లడ్డూ వ్యవహారంపై ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే ఎలాంటి చర్యలనూ సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## భారత 'బ్రహ్మోస్'కు పెరుగుతున్న డిమాండ్..

ఢిల్లీ, మార్చి 09 (భారత శక్తి): భారత రక్షణ ఎగుమతులకు మరో పెద్ద విజయం దక్కింది. అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేసేందుకు ఇండోనేషియా ముందుకు వచ్చింది. ఈ మేరకు భారత్‌తో ఒప్పందం కుదిరినట్టు ఇండోనేషియా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం అధికారికంగా ప్రకటించింది. సముద్ర రంగంలో సైనిక హార్డ్‌వేర్‌ను ఆధునికీకరించడంతో పాటు, రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో భాగంగానే ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఇండోనేషియా రక్షణ శాఖ అధికార ప్రతినిధి రికో రికార్డో సిరైత్ 'రాయిటర్స్' వార్తా సంస్థకు వివరించారు. చాలాకాలంగా సాగుతున్న చర్చలు, 2025లో ఇరు దేశాల రక్షణ మంత్రుల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశం తర్వాత ఈ ఒప్పందంపై వేగంగా పురోగతి సాధించారు. భారత్ నుంచి బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేస్తున్న రెండో విదేశీ దేశం ఇండోనేషియా. 2022లోనే ఫిలిప్పీన్స్ 375 మిలియన్ డాలర్ల ఒప్పందంతో మూడు బ్రహ్మోస్ బ్యాటరీలను కొనుగోలు చేయగా, 2024లో తొలి విడత డెలివరీలు పూర్తయ్యాయి. భారత్, రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ బ్రహ్మోస్ క్షిపణిని భూమి, గగనతలం, నౌకలు, జలాంతర్గాముల నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై జరిపిన దాడుల్లో బ్రహ్మోస్ అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఈ క్షిపణి విజయం తర్వాత భారత నౌకాదళం, వాయుసేన కోసం మరిన్ని బ్రహ్మోస్ సిస్టమ్‌ల కొనుగోలుకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో బ్రహ్మోస్ క్షిపణిపై అంతర్జాతీయంగా ఆసక్తి పెరిగింది.

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్..

ఢిల్లీ, మార్చి 09 (భారత శక్తి): పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. సోమవారం నాడు రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక ప్రకటన చేశారు. శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది. దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీతో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా విపక్షాలు ఇలాగే సభ నుంచి వాకౌట్ చేశాయని ఆయన గుర్తుచేశారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నడ్డా ధ్వజమెత్తారు.

## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్



అమరావతి, మార్చి 09 (భారత శక్తి): మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు లాంఛనంగా ఆవిష్కరించారు. ఇవాళ రేవేంద్రపాడు చేరుకున్న మంత్రి లోకేశ్ కు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరిగింది. విగ్రహావిష్కరణ తరువాత అక్కడ ఉన్న ఎన్టీఆర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు లోకేశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో ఆయన కాసేపు ముచ్చటించి, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసరనేని జశ్వంత్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశినేని శ్రీఅనిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానికులు తరలిరావడంతో రేవేంద్రపాడులో కోలాహలం నెలకొంది.

## అటువైపు వెళ్లొద్దు...
## ఇరాన్‌లోని భారతీయులకు కేంద్రం అలర్ట్

ఇరాన్, మార్చి 09: పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులకు సోమవారం ఒక కీలక సూచన జారీ చేసింది. తమతో ముందుగా సంప్రదించకుండా దేశం విడిచి వెళ్లేందుకు ఏ భూ సరిహద్దు వైపు వెళ్లవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "భారత పౌరులు ఎంబసీ నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు పొందిన తర్వాతే సరిహద్దుల వైపు ప్రయాణించాలి. ఒకవేళ ఇరాన్ భూభాగం విడిచిపెట్టాక, పొరుగు దేశంలోకి ప్రవేశం లభించక ఇబ్బందులు పడితే, ఆ తర్వాత మేం ఎలాంటి సహాయం అందించలేము" అని రాయబార కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది. అత్యవసర సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు లేదా ఈమెయిల్ ద్వారా తమను సంప్రదించాలని సూచించింది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు ప్రారంభించినప్పటి నుంచి పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా డ్రోన్లు, క్షిపణులతో ఎదురుదాడులకు దిగుతోంది. ఈ నేపథ్యంలోనే భారత ఎంబసీ ఈ అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు, ఇరాన్ దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. ఇది ప్రాంతీయ భద్రతకు పెను ముప్పు అని, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. అయితే, తమ దాడులు ఆత్మరక్షణ కోసమేనని, పొరుగు దేశాల నుంచే తమపైకి క్షిపణులు ప్రయోగిస్తున్నారని ఇరాన్ వాదిస్తోంది. ఈ ఆరోపణలను సౌదీ అరేబియా తోసిపుచ్చింది.

## నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ ప్రభంజనం...
## పాత పార్టీలను తుడిచిపెట్టిన బాలెన్ షా పార్టీ

నేపాల్, మార్చి 09: నేపాల్ రాజకీయాల్లో చారిత్రక శకం ఆవిష్కృతమైంది. కేవలం మూడున్నరేళ్ల క్రితం ఆవిర్భవించిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్పీ), పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. దశాబ్దాలుగా పాతుకుపోయిన సంప్రదాయ పార్టీలను తుడిచిపెడుతూ, సోమవారం సాయంత్రానికి వెలువడిన ఫలితాల్లో తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఫస్ట్‌పాస్ట్ దిపోస్ట్ (ఎఫ్‌పీటీపీ) విధానంలో 165 స్థానాలకు గాను 163 స్థానాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, ఆర్ఎస్పీ ఏకంగా 125 సీట్లలో విజయభేరి మోగించింది. ఈ ఎన్నికల సునామీలో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ సహా ఎందరో రాజకీయ హేమాహేమీలు ఓటమి పాలయ్యారు. ఆర్ఎస్పీ ప్రధాని అభ్యర్థి, ఖాట్మండు మాజీ మేయర్ బాలెన్ షా.. ఓలీకి కంచుకోటగా భావించే ఝాపా 5 నియోజకవర్గంలో ఆయనపై ఘనవిజయం సాధించారు. నేపాల్ పార్లమెంటరీ చరిత్రలోనే ఏ అభ్యర్థికి రానన్ని అత్యధికంగా 68,348 ఓట్లను బాలెన్ షా దక్కించుకోవడం విశేషం. మరోవైపు, నేపాలీ కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థిగా భావించిన గగన్ థాపా కూడా ఆర్ఎస్పీ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. ఎఫ్‌పీటీపీ విధానంలోనే కాకుండా, దామాషా ప్రాతినిధ్య (ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్) పద్ధతిలోనూ ఆర్ఎస్పీ 48 శాతానికి పైగా ఓట్లతో ఆధిక్యంలో ఉంది. ఈ ట్రెండ్ కొనసాగితే, 275 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలో ఆర్ఎస్పీ దాదాపు మూడింట రెండొంతుల మెజారిటీతో (సుమారు 184 సీట్లు) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. 1991 తర్వాత ఏ ఒక్క పార్టీ కూడా ఇంతటి భారీ మెజారిటీని సాధించలేదు.

**ప్రజాగ్రహం ఫలితమే ఈ విజయం**

సంప్రదాయ పార్టీల పాలనలో పెరిగిన అవినీతి, బంధుప్రీతి, ఆర్థిక వైఫల్యాలపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "ప్రజా సంస్థలలో నిపుణులకు బదులుగా పార్టీలకు దగ్గరైన వారిని నియమించడం వంటి దుష్పరిపాలనపై ప్రజలు విసిగిపోయారు. పాత పార్టీల నాయకత్వం తమ అహంకారాన్ని వీడకపోవడమే ఈ ఫలితాలకు కారణం," అని రాజకీయ విశ్లేషకుడు రాజేంద్ర మహర్జన్ వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా దేశ ఆర్థిక వ్యవస్థ మందగించడం, యువతకు ఉద్యోగాలు లేకపోవడం, ఉపాధి కోసం పెద్ద సంఖ్యలో విదేశాలకు వలస వెళ్లడం వంటి అంశాలు పాత నాయకత్వంపై వ్యతిరేకతను పెంచాయి. ఈ అంశాలన్నీ కలిసి కొత్త రాజకీయ శక్తి ఆవిర్భావానికి మార్గం సుగమం చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ చారిత్రక తీర్పుతో నేపాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలైంది.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

రష్యా, మార్చి 09: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ దురాక్రమణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యాఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

## సంక్షేమ పథకాలు బరువైనాయి.. సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 09 (భారత శక్తి): రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పెట్టుకున్న వెల్ఫేర్ (సంక్షేమ) కమిట్‌మెంట్స్ బరువైనాయి అని సీఎం అన్నారు. ఈ సమయంలో మీకు నిధులు ఇవ్వాలంటే సద్వినియోగం చేసుకుంటారన్న నమ్మకం, విశ్వాసం కలగాలని పోలీసు ఉన్నతాధికారులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ పోలీసు అకాడమీలో నిర్వహించిన తెలంగాణ పోలీసు ఆఫీసర్స్ రిట్రీట్ 2026 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పోలీసు శాఖకు నిధులు ఇచ్చేందుకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ నమ్మకం కలిగించాలి. ల్యావిష్‌గా స్పెండ్ చేసేంత లగ్జరీ మన దగ్గర లేదు. ఫ్రాంక్లీ స్పీకింగ్... మీ అందరికీ తెలుసు. స్టేట్‌కు ఉన్న అప్పులు కానీ, ఇతర పరిస్థితులు కానీ. ఇక నేను పెట్టుకున్న వెల్ఫేర్ (సంక్షేమ) కమిట్‌మెంట్స్ ఇంకా బరువైనాయి. వీటన్నింటిని సమన్వయం చేసుకుంటూనే మీకు నిధులు ఇవ్వాలి అంటే సద్వినియోగం జరుగుతాయనే నమ్మకం, విశ్వాసం కలగాలి. చట్టం రూపంలో మార్చుకుంటే నిధులు వస్తాయి.. రక్షణ కల్పించబడుతుంది అని సీఎం



వ్యాఖ్యానించారు.

**మీరు ఏ కేటగిరో నాకు తెలుసు..!**

ఈ రెండేండ్లలో పైరవీలు చేసిన వారెవరూ లేరు. నాకు, శివధర్ రెడ్డి, సీఎస్‌కు మాత్రమే పోస్టింగ్‌ల విషయం తెలుసు. మీరు టీవీల్లో మాత్రమే చూసుకున్నారు. పొలిటికల్ ఎగ్జిక్యూటివ్స్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు కూడా తెలియదు. ఐపీఎస్ అధికారుల విషయంలో మూడు కేటగిరిల కింద జాబితా సిద్ధం చేసుకున్నా. అధికారి పేరు చెబితే వారు ఏ కేటగిరినో ఆటోమేటిక్‌గా తెలిసిపోతది. వారికి ఎస్పీ కేడర్ ఇవ్వాలా..? ఆఫీస్ మేనేజ్‌మెంట్ ఇవ్వాలా..? లేదంటే ఖాళీగా ఎవర్నీ కూర్చోబెట్టాలని లిస్ట్ చేసి పెట్టుకున్నాను అని సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పోలీసు అధికారులు కూడా డేటా ఆధారంగా అనాలసిస్‌తో పని చేసినప్పుడు రిజల్ట్ వస్తుందని సీఎం వ్యాఖ్యానించారు.

**ఆల్రెడీ భోజనాలు అయిపోయాయి..**

ఆల్రెడీ భోజనాలు అయిపోయాయి.. వాళ్ల దాంట్లో వీళ్ల దాంట్లో కొంచెం తగ్గించి వడ్డించేందుకు ప్రయత్నిస్తాం. డిసెంబర్‌లోనే రిట్రీట్ చేసుకుంటే కొంత సమయం దొరుకుతుంది. కొంత నిధులు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. తప్పనిసరిగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకోండి. ఆ తర్వాత వచ్చే 2, 3 నెలల్లో బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తాం. కొంత వెసులుబాటు దొరుకుతుంది అని సీఎం రేవంత్ తెలిపారు.

## అమెరికాపై ఇరాన్ సైబర్ దాడులు...
## టార్గెట్లను పంచుకున్నారు!

అమెరికా, మార్చి 09: ఫిబ్రవరి 28న ఇరాన్‌పై జరిగిన దాడుల తర్వాత అమెరికా కీలక వ్యవస్థలపై సైబర్ ముప్పు తీవ్రమైంది. ఆ దాడులు జరిగిన కొన్ని గంటల్లోనే 60కి పైగా ఇరాన్ అనుకూల హ్యాకింగ్ గ్రూపులు ఆన్‌లైన్ వేదికగా అమెరికాపై దాడులకు సిద్ధమైనట్లు ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'క్లౌడ్‌సెక్' సోమవారం విడుదల చేసిన రిపోర్టులో వెల్లడించింది. ఈ హ్యాకర్లంతా టెలిగ్రామ్ వేదికగా 'ఎలక్ట్రానిక్ ఆపరేషన్స్ రూమ్'ను ఏర్పాటు చేసుకుని, తమ టార్గెట్లను పంచుకుంటున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాల కంటే కూడా సైద్ధాంతిక కారణాలతోనే వీరు ఏకమవుతుండటంతో ఈ దాడులను అంచనా వేయడం, అడ్డుకోవడం కష్టంగా మారిందని నివేదిక పేర్కొంది. అమెరికాలోని పవర్ గ్రిడ్లు, వాటర్ సప్లై నెట్‌వర్క్‌లు, ఉత్పాదక సంస్థలను నియంత్రించే సుమారు 40 వేలకు పైగా ఇండస్ట్రియల్ కంట్రోల్ సిస్టమ్స్ (ఐసీఎస్) పబ్లిక్ ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయి ఉన్నాయని, వీటికి కనీస పాస్‌వర్డ్ భద్రత కూడా లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపింది. కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఈ సైబర్ దాడులు చేయడం హ్యాకర్లకు మరింత సులువుగా మారిందని క్లౌడ్‌సెక్ పరిశోధకులు తెలిపారు. సిస్టమ్స్‌పై ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తులు సైతం ఏఐ టూల్స్ సహాయంతో కేవలం ఐదు నిమిషాల్లోనే అమెరికాలోని టార్గెట్లను గుర్తించగలరని సంస్థ జరిపిన ఒక ప్రయోగంలో తేలింది. దీనికోసం ఎలాంటి ప్రత్యేక టూల్స్ వాడాల్సిన అవసరం కూడా లేకపోవడం గమనార్హం. డిఫెన్స్, సెక్యూరిటీ కోసం వాడే ఏఐ టూల్స్‌నే హ్యాకర్లు ఇప్పుడు దాడులకు వాడుకుంటున్నారని నిపుణులు హెచ్చరించారు. అమెరికాపై సైబర్ ముప్పు దశాబ్ద కాలంగా పెరుగుతూ వస్తోందని, అయితే ఫిబ్రవరి 28 దాడులు ఆ ముప్పును మరింత వేగవంతం చేశాయని క్లౌడ్‌సెక్ సంస్థ స్పష్టం చేసింది.

# ప్రజల సమస్యలు పరిష్కరించండి: అధికారులకు మాజీ కార్పొరేటర్ల వినతి





**హయత్ నగర్, మార్చి 9 (భారతశక్తి) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇతర మాజీ కార్పొరేటర్లు సోమవారం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంతో పాటు హయత్ నగర్ డివిజన్ లోని ప్రధాన సమస్యలపై అధికారులతో చర్చించారు.

**వినతి పత్రంలోని ప్రధానాంశాలు**

* కుమ్మరి కుంట చెరువు: హయత్ నగర్‌లోని కుమ్మరి కుంట చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయిందని, దీనివల్ల దుర్వాసన రావడమే కాకుండా దోమల బెడద పెరిగిందని పేర్కొన్నారు. తక్షణమే చెరువును శుభ్రం చేయాలని కోరారు.
* దెబ్బతిన్న రహదారులు: హయత్ నగర్ నుంచి ఇంజాపూర్ వెళ్లే మార్గంలో జైశ్వాల్ ఫర్నిచర్ వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. విజయవాడ నాగార్జునసాగర్ జాతీయ రహదారులను కలిపే ఈ ప్రధాన మార్గంలో గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు.
* పార్క్ స్థలాల రక్షణ: డివిజన్‌లోని పలు కాలనీల్లో పార్కు స్థలాలకు రక్షణ లేకపోవడంతో ఆక్రమణలకు గురవుతున్నాయని, వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.
* పారిశుధ్యం: కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాధా ధీరజ్ రెడ్డి (ఆర్.కె.పురం), కొప్పుల నరసింహారెడ్డి (మన్సూరాబాద్), పవన్ (కొత్తపేట), రంగ నరసింహ గుప్తా (చైతన్యపురి), ప్రేమ మహేశ్వర్ రెడ్డి (గడ్డిఅన్నారం), చింతల అరుణా సురేందర్ యాదవ్ (నాగోల్) తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా పార్క్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

* **నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించాలి..**
* **ప్లే ఏరియాకు మరమ్మతులు చేపట్టాలి: ఆర్వీ కర్ణన్ ఆదేశం**

హైదరాబాద్ మార్చి 9 (భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నగర పారిశుద్ధ్యం, పార్కుల సుందరీకరణపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఇందిరా పార్క్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్కులోని పలు విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అక్కడి నిర్వహణపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**వ్యర్థాలు ఉంటే సహించేది లేదు**

పార్కు ఆవరణలో అక్కడక్కడా పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాల పై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. సందర్శకులకు ఇబ్బంది కలగకుండా ఈ వ్యర్థాలను తక్షణమే తరలించాలని స్పష్టం చేశారు. పార్కును నిరంతరం శుభ్రంగా ఉంచుతూ, ప్రజలను ఆకర్షించేలా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు.

**పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు:**

పార్కులోని చిల్డ్రన్ ప్లే ఏరియా పరిస్థితిని గమనించిన కమిషనర్.. పాడైన ఆట వస్తువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని 'హుకుం' జారీ చేశారు. పిల్లలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, ప్లే ఏరియాను వీలైనంత త్వరగా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

"నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే లక్ష్యం. పారిశుద్ధ్య విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు."

**— ఆర్వీ కర్ణన్, జీహెచ్ఎంసీ కమిషనర్**

ఈ తనిఖీ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు జోనల్ కమిషనర్ మంగతాయారు, కవాడిగూడ డిప్యూటీ కమిషనర్ పుష్పలత, అర్బన్ బయోడైవర్సిటీ (UBD), సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ (SWM) విభాగాల ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పవర్‌లిఫ్టింగ్‌లో ప్రదీప్‌కుమార్‌కు రజతం

* **క్రీడా శాఖ మంత్రి అభినందనలు**



హైదరాబాద్: మార్చి 9 :భారతశక్తి : ఈజిప్టులోని కైరో వేదికగా గత నెలలో జరిగిన ప్రపంచకప్ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో తెలంగాణకు చెందిన రిటైర్డ్ గెజిటెడ్ అధికారి పెరుమాళ్ల ప్రదీప్‌కుమార్ రజత పతకం సాధించారు. మాస్టర్స్ విభాగం 82.5 కిలోల బరువు విభాగంలో పోటీపడ్డ ఆయన.. మొత్తం 400 కిలోల బరువును ఎత్తి రెండో స్థానంలో నిలిచారు. మల్కాజిగిరి కమిషనరేట్ లో అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన ప్రదీప్‌కుమార్, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్ర కీర్తిని చాటారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ప్రదీప్‌కుమార్‌కు ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి




మణుగూరు, మార్చి 09 (భారతశక్తి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు పిలుపునిచ్చారు. సోమవారం పూల మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు మండల అధికారులతో 5 కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది చెత్త డబ్బాలు ప్రతి ఏరియాలో పెట్టారని వాటిలో మాత్రమే చెత్త వేయాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. వేసవిలో సమీపిస్తున్న వేళా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, సిఐ నాగబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ రామారావు, రెవెన్యూ అధికారులు కుంజ నరసింహరావు, మున్సిపల్ సిబ్బంది ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ఆరు రోజుల పాటు ప్రత్యేక దృష్టి సారించాలి

* **ట్రైనీ మున్సిపల్ కమిషనర్లకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశం**






హైదరాబాద్, మార్చి 09 (భారత శక్తి) : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలో వచ్చే ఆరు రోజుల పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ గ్రూప్ 1 ట్రైనీ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ కోసం నియమితులైన 18 మంది ట్రైనీ అధికారులతో సోమవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రైనీ అధికారులు ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు, సూపర్వైజర్ల హాజరు వివరాలను సేకరించాలని సూచించారు. చెత్త తరలింపునకు ఉపయోగిస్తున్న సాట్ (SAT) వాహనాలు, రాంకీ వాహనాల పనితీరును పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో గమనించిన అంశాలపై ఒక పేజీ నివేదికను సమర్పించాలని, ప్రతి సాయంత్రం వెబ్ఎక్స్ ద్వారా నిర్వహించే సమీక్షా సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు. ఇక్కడ పొందే అనుభవం భవిష్యత్తులో విధులను సమర్థవంతంగా నిర్వహించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు మందా మకరందు, రవికిరణ్ పాల్గొన్నారు.

**ప్రజావాణికి 52 విన్నపాలు**

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 52 ఫిర్యాదులు, విన్నపాలు అందాయి. అదనపు కమిషనర్లు సత్యనారాయణ, రవికిరణ్, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

# మత్తులో స్టీరింగ్ పడితే జైలుకే!

* **మల్కాజిగిరిలో వారాంతపు తనిఖీల్లో 321 మందిపై కేసులు**
* **భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 కింద కఠిన చర్యలు**






| SNO | VIOLATION | CHALLANS IMPOSED |
|---|---|---|
| 1 | Cell phone driving | 1034 |
| 2 | Triple riding | 1691 |
| 3 | Over speed | 1342 |
| 4 | Signal jump | 1430 |
| 5 | Wrong side | 8613 |
| 6 | Obstruction of carriage way | 7083 |

| SNO | POLICE STATION | BOOKED CASES |
|---|---|---|
| 1 | Begumpet Tr.PS | 32 |
| 2 | Trimulgerry Tr.PS | 31 |
| 3 | Gopalapuram Tr.PS | 53 |
| 4 | Alwal Tr.PS | 66 |
| 5 | Malkajgiri Tr.PS | 18 |
| 6 | Jawaharnagar Tr. PS | 0 |
| 7 | Uppal Tr.PS | 49 |
| 8 | Kushaiguda Tr.PS | 10 |
| 9 | Ghatkesar Tr.PS | 8 |
| 10 | L.B Nagar Tr.PS | 15 |
| 11 | Vanasthalipuram Tr.PS | 39 |
| | TOTAL | 321 |

మల్కాజిగిరి, మార్చి 9 :భారతశక్తి: వారాంతపు మత్తులో జోగుతూ వాహనాలు నడిపేవారిపై మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఏకంగా 321 మంది మద్యం బాబులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం.

**వాహనాల వారీగా వివరాలు**

పోలీసుల తనిఖీల్లో 249 ద్విచక్ర వాహనాలు, 11 త్రీ వీలర్లు, 59 ఫోర్ వీలర్లు మరియు రెండు భారీ వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిపోయారు. వీరిలో 11 మందికి రక్తంలో ఆల్కహాల్ శాతం (BAC) 301 mg కంటే ఎక్కువగా ఉన్నట్లు తేలింది. వీరందరినీ త్వరలోనే కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

**గత వారం తీర్పులు:**

మార్చి 1 నుండి 7వ తేదీ వరకు నమోదైన పాత కేసులకు సంబంధించి కోర్టులో 228 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో ఐదుగురికి జరిమానాతో పాటు జైలు శిక్ష పడగా, మరో పది మందికి జరిమానా మరియు సామాజిక సేవ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మిగిలిన 213 మందికి జరిమానా విధించారు.


**హెచ్చరిక: 10 ఏళ్ల జైలు శిక్ష పడవచ్చు!**

"మద్యం సేవించి వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, ఇకపై సాధారణ కేసులు కాకుండా భారతీయ న్యాయ సంహిత (BNS)2023, సెక్షన్ 105 కింద 'హత్య కాని నేరపూరిత నరహత్య' కేసులు నమోదు చేస్తాం. దీనివల్ల నిందితులకు పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది" అని మల్కాజిగిరి డి.సి.పి స్పష్టం చేశారు.

# రైస్ మిల్లర్ల సమస్యలపై అదనపు కలెక్టర్ కు వినతి

* **నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన**






ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 09 (భారత శక్తి) : ములుగు జిల్లా రైస్ మిల్లర్ యజమానులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతూ ప్రజావాణిలో సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి కి వినతి పత్రాన్నిఅందజేశారు. అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు, ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్నిసంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్నిఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీలు, గోదాముల కొరత, ధాన్యం నాణ్యత సమస్యలు వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్లర్లు నష్టాల బాటలోనడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 201920 కరోనా కాలంలో ప్రభుత్వం ధాన్యం భారీగా కేటాయించడంతో చాలా రైస్ మిల్లులు సమయానికి సీఎంఆర్ బియ్యం అందించలేకపోయాయని తెలిపారు. హమాలీలు, గోదాముల కొరతతో పాటు అనేక ఇబ్బందుల వల్ల ధాన్యం నిల్వలు ఎక్కువకాలం ఉండి నాణ్యత దెబ్బతిన్నదని, దీనివల్ల మిల్లర్లు భారీ నష్టాలను చవిచూశారని అన్నారు. అదేవిధంగా అప్పట్లో ధాన్యం మద్దతు ధర రూ:1835 లు ఉండగా ప్రస్తుతం 202526 నాటికి రూ : 2389 లకు పెరిగిందని తెలిపారు. మేము ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, దీనితో పాటు ప్రభుత్వం విధించిన 25 శాతం అపరాధ రుసుం, 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని అన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్, డ్రైయేజ్,కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్నిసంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మిల్లర్లకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేసి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరారు. రైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని, ఈ రంగం క్షీణిస్తే రైతులు, కార్మికులు, రవాణా రంగం వంటి అనేక రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.